

## అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకినాడ డెయిరీ ఫారం సెంటర్‌లో సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ కాకినాడను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అనంతలక్ష్మి పాల్గొన్నారు.

- మెయిన్‌లో



## చంద్రబాబు గజిని

సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను నమ్మవద్దని, ఆయనో గజిని అని కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించిన నగరి ఎమ్మెల్యే రోజా ఎద్దేవా చేశారు.

- మెయిన్‌లో


# సాక్షి 24|7

తూర్పుగోదావరి

ఆదివారం 27-8-2017




## నేడే వైఎస్ జగన్ రాక

- కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి ఆయన రాకతో మరింత జోష్
- ఇప్పటికే రాష్ట్రనేతలతో విస్తృత ప్రచారం
- నేటి రోడ్ షో, సభలకు వైఎస్సార్‌సీపీ పకడ్బందీ ఏర్పాట్లు

2లో



**యముడు-11 సినిమా...**

కాకినాడ కేంద్రంగా ఆయుధాలను అక్రమ రవాణా చేస్తున్నారన్న నేపథ్యంలో రాష్ట్ర హోం మంత్రి సినిమా హీరో పాత్రధారి సూర్యకు రహస్యంగా వాటిని కనిపెట్టి అరికట్టే బాధ్యతలు అప్పగిస్తారు. కొన్ని రోజుల పరిశీలన అనంతరం ఆయుధాలు కాదు మాదక ద్రవ్యాలు స్మగ్లింగ్ చేస్తున్నారని హీరో కనిపెట్టి వాటిని అరికడతాడు. అందులో కాకినాడ నగరంలో షిప్పుల ఓనర్‌ను ముందుగా పెద్దమనిషని నమ్మిన పోలీసులకు తరువాత అతనే ఈ మాదక ద్రవ్యాల స్మగ్లింగ్‌కు మూల కారకుడని తేలుతుంది. ఇది సినిమా కథ ... మరి కాకినాడలో జరుగుతున్నదేమిటి... మీరే చదవండి.

# గుట్కా కింగ్

- గుట్కా స్మగ్లింగ్ చేస్తున్న ప్రజాప్రతినిధి 'అన్న'
- కలసి వస్తున్న ఎండు చేపల ఎగుమతి వ్యాపారం
- కోల్‌కతా, ముంబాయి నుంచి గుట్కా దిగుమతి
- కాకినాడ కేంద్రంగా జిల్లా వ్యాప్తంగా సరఫరా
- నెలలో కోట్లలో టర్నోవర్
- అంతా 'అన్న' చేతుల్లోనే నడుస్తున్న వ్యవహారం

సాక్షి, కాకినాడ :

సినిమాలో కాకినాడకు లింక్ పెట్టడం కాకతాళీయమైనా కాకినాడ కేంద్రంగా సాగుతున్న స్మగ్లింగ్‌ను గమనిస్తే ఆ సినిమా నిర్మాతకు, కథా రచయితకు ఇక్కడ కదలికలు తెలిసాయా? ఉప్పు అందిందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి తాజా పరిణామాలు గమనిస్తే... సినిమాలో చూపించిన విధంగా కాకినాడ కేంద్రంగా మాదక ద్రవ్యాల బదులు నిషేధిత గుట్కా అక్రమ రవాణా

- మిగతా 2లో









## 'ఆడ'నే వదిలేశారు

- పాఠశాల ఆవరణలో వెలుగుచూసిన శిశువు
- గమనించిన విద్యార్థి ద్వారా పెద్దలకు సమాచారం
- పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

3లో



# 'కాకినాడ'కు కేంద్ర నిధులు తెస్తాం

**• అభివృద్ధి చేసే అవకాశం వైఎస్సార్ కాంగ్రెస్‌కు ఇవ్వండి • తిరుపతి ఎంపీ వెలగపల్లి వరప్రసాద్ వినతి**

సాక్షి ప్రత్యేక ప్రతినిధి, కాకినాడ :

కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి కాకినాడను సుందర నగరంగా అభివృద్ధి చేసే అవకాశం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాలని తిరుపతి ఎంపీ వెలగపల్లి వరప్రసాద్ కోరారు. శనివారం సాయంత్రం కాకినాడలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత మూడేళ్ల కాలంలో చంద్రబాబు ఏ ఒక్క కులానికీ, ఏ వర్గానికీ న్యాయం చేయలేదన్నారు. దళితులపై తీవ్ర వ్యాఖ్యలు చేయడంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ముందుంటే, మంత్రులు కూడా ఆ బాటలోనే వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలకు గండికొట్టి బీసీలకు అన్యాయం చేశారన్నారు. ముస్లింలకు ఎంతో చేశారని చంద్రబాబు చెబుతున్నారని, కానీ మంత్రివర్గంలో ఒక్క మైనారిటీ సోదరుడికీ చోటు కల్పించకపోవడమే ఆయన చిత్తశుద్ధి ఏమిటో చెప్పకనే చెబుతోందని విమర్శించారు. పేదలకు మూడేళ్లలో ఒక్కటంటే ఒక్క ఇల్లూ కట్టని ఘనత కూడా చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఇప్పటికైనా టీడీపీకి బుద్ధి చెప్పాలని, కాకినాడ ప్రజలే దీనికి నాంది పలకాలని కోరారు. టీడీపీ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని చెప్పారు.



కాకినాడలో మీడియాతో మాట్లాడుతున్న తిరుపతి ఎంపీ వి.వరప్రసాద్

# నేడే వైఎస్ జగన్ రాక

**» వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులకు మరింత ఊపు » ముగియనున్న ప్రచారం**

కాకినాడ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి :

కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార హోరుకు ఆదివారంతో తెర పడనున్న నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రచారానికి వస్తున్నందున ప్రతిపక్ష పార్టీ అభ్యర్థుల్లో మరింత ఊపు పెంచనుంది. 12 రోజుల పాటు సాగిన ప్రచార పర్వంలో అధికార టీడీపీ, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులు హోరా హోరా హోరీగా తలపడ్డారు. అధికార దర్పం, అర్థ బలాన్ని ప్రధానంగా ప్రదర్శించడంతోపాటుగా అందుబాటులోఉన్న అధికార యంత్రాంగాన్ని భారీ ఎత్తున దుర్వినియోగం చేస్తూ టీడీపీ ప్రచారం చేస్తూ ఉంటే ప్రజాభిమానం, వారి ఆదరణతోనే వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థులు ముందుకెళుతున్నారు. ముఖ్యమంత్రిగా గద్దెనెక్కి మూడేళ్లు పూర్తయిన తరుణంలో జరుగుతున్న ఈ ఎన్నికల్లో చంద్రబాబునాయుడు మళ్లీ పాత హామీలనే కాకినాడ వాసులపై గుప్పిస్తున్నాడు. ఏ ఊరెళితే ఆ ఊరును ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తానని ఈ మూడేళ్లలో కాలక్షేపం చేసిన చంద్రబాబు మళ్లీ కాకినాడ ప్రజలను హామీలతో నమ్మించే యత్నం చేస్తున్నారు. చంద్రబాబు మంత్రివర్గంలోని సీనియర్ మంత్రి యనమల రామకృష్ణుడు, కీలక మంత్రి నిమ్మకాయల చినరాజప్ప కొద్ది రోజులుగా ఇక్కడే తిష్ట వేసి అధికార పార్టీ వ్యూహాన్ని రచిస్తున్నారు. ప్రచారం ముగియడానికి రెండు రోజుల ముందు కాకినాడకు వచ్చిన చంద్రబాబు తొలి రోజున తన సుడిగాలి పర్యటనలో ఈ మూడేళ్లలో తానెందుకు చెప్పింది చేయలేక పోయారో అనే అంశంపై వివరణ ఇవ్వకపోగా పాతవాటినే వల్లెవేశారు. ఇక ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ తరపున ఎన్నికల సంరంభం మొదలైన నాటి నుంచీ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు వేణుంబాక విజయసాయిరెడ్డి, ముఖ్య నేతలు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ ఇక్కడే ఉంటూ పకడ్బందీగా ప్రచారాన్ని నడిపిస్తున్నారు. చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి నినాదంలోని డొల్ల తనాన్ని వారు ఎండగడుతున్నారు.

మూడేళ్లలో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా నెరవేర్చలేదని సభల్లో నిలదీస్తున్నారు. విభజన తరువాత అన్ని విధాలా నష్ట పోయిన ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ఏ రకమైన అవినీతి, అసమర్థ పాలనను అందిస్తున్నారో కూడా వైఎస్సార్ కాంగ్రెస్ విమర్శిస్తోంది. పార్టీ నేత ప్రచారానికి తోడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం ఉదయం నుంచీ నగరంలో సుడిగాలి పర్యటన చేయనున్నారు.

టీడీపీ పాలన ఎంత అప్రజాస్వామికమైందో ఆయన కాకినాడ ప్రజలకు తెలియజేయనున్నారు. రాజధాని మొదలు పట్టిసీమ వరకూ ఏ విధంగా అవినీతికి పాల్పడుతున్నారో చెప్పడంతో పాటుగా ఎన్నికలపుడు ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన హామీలను ఏ విధంగా తుంగలో తొక్కారో వివరించనున్నారు. వాస్తవానికి జగన్ పర్యటన రెండు రోజుల పాటు శని, ఆదివారాల్లో జరుగాల్సి ఉంది.

అయితే నంద్యాల ఉప ఎన్నికల పర్యటనలో ఏకబిగిన 13 రోజుల పాటు విస్తృతంగా పర్యటించిన తరువాత ఆయన అనారోగ్యానికి గురయ్యారు. పూర్తి స్వస్థత చేకూరక పోవడంతో శనివారం నాటి పర్యటన మాత్రం రద్దయింది. జగన్ ఇంకా కోలుకోనప్పటికి చివరి రోజున ప్రచారానికి వెళ్లాల్సిందేనన్న కృత నిశ్చయంతో ఆయన కాకినాడకు వస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. చివరి రోజున ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఇద్దరూ ప్రచార సమరంలో పాల్గొంటూ ఉండటంతో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం మరింత వాడిగా వేడిగా ఉండటంతో పాటుగా పతాకస్థాయికి చేరుకోనుంది.

# సీఎంకు నిరసనల సెగ



నాగమల్లితోట జంక్షన్ వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

భానుగుడి (కాకినాడ) :

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రజలు నిరసన గళం వినిపించారు. నాగమల్లితోట జంక్షన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అగ్రిగోల్డ్ బాధితులు తమకు తగిన న్యాయం చేయాలని, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. నేరం చేసిన వారు దర్జాగా తిరుగుతున్నారని, తామంతా రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. వారంతా ముఖ్యమంత్రి కాన్వాయ్ వద్దకు వెళ్ళేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. సభాప్రాంగణానికి దూరంగా వారిని నిలిపివేయడంతో అసహనం వ్యక్తం చేశారు. తమను పట్టించుకునే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తమకు న్యాయం చేయకుండా బాబు ఎన్నాళ్ళు తప్పించుకు తిరుగుతారని ప్రశ్నించారు.

# గుట్కా కింగ్

▶ మొదటి పేజీ తరువాయి

గుట్టుగా సాగుతుందా? ఈ ప్రశ్నకు అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. నిషేధిత గుట్కా వ్యాపారానికి జిల్లా కేంద్రం కాకినాడను అడ్డాగా చేసుకుని కొందరు పెద్దలు కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఓ ప్రజాప్రతినిధి అన్న ఈ వ్యాపారాన్ని వెనుక నుంచి నడిస్తూ... కోట్ల రూపాయల ఆదాయం ఆర్జిస్తున్నట్టు సమాచారం.

**పోర్టు నగరం అనుకూలం...**

నిషేధిత వస్తువులు ఏవైనా అక్రమ రవాణా (స్మగ్లింగ్) చేసేందుకు అతి సులువైనది సముద్ర మార్గం. పోర్టు ఉన్న నగరాలు ఇందుకు అనువుగా ఉంటాయి. నిషేధిత గుట్కాను పోర్టు నగరాలైన కోల్‌కత, ముంబాయిల నుంచి కాకినాడకు తరలిస్తున్నారు. ఇక్కడ నుంచి ఎండు చేపలు, ఇతర వస్తువులు ఎగుమతి చేసే వ్యాపారులతో స్మగ్లర్లు ఒప్పందాలు చేసుకుని వ్యాపారం చేస్తున్నారు. స్థానికంగా 'పవర్' ఉన్న వారు ఈ వ్యాపారంలో ఏక ఛత్రాధిపత్యం చెలాయిస్తున్నారని గుప్పమంటోంది. కోల్‌కత, ముంబాయి నగరాల నుంచి వస్తున్న గుట్కా ప్యాకెట్లను కాకినాడ కేంద్రంగా జిల్లాలోని ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్టు తెలిసింది. జిల్లాలో నెలకు దాదాపు రూ.10 కోట్ల వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా. జిల్లాలో పలుచోట్ల అధికారులు దాడులు నిర్వహించి గుట్కా ప్యాకెట్లను పట్టుకుంటున్నా... సరఫరా చేస్తున్న కేంద్రాన్ని మాత్రం ఏమీచేయలేకపోతున్నారు. ఇటీవల రాజానగరంలో పెద్దమొత్తంలో గుట్కా ప్యాకెట్లను అధికారులు పట్టుకున్నారు. అలాగే ఏడాది కాలంలో రాజమహేంద్రవరం నగరంలోని మెయిన్ రోడ్డులో గుట్కా హోల్‌సేల్ వ్యాపారులపై రెండు సార్లు దాడులు జరిగాయి.

**దండిగా ఆదాయం...**

గుట్కా నిషేధిత వస్తువు కావడంతో అధిక ధరలు నిర్ణయించినా అమ్ముడుపోతున్నాయి. ఉదాహరణకు రూ.5 ఉన్న ప్యాకెట్ ధర రూ. 10 చొప్పున విక్రయిస్తున్నారు. ఫలితంగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తుండడంతో వ్యాపారుల పాలిట గుట్కా కల్పవృక్షంగా మారింది. దీంతో ఈ వ్యాపారంలో అన్ని వ్యవహారాలను 'పవర్' ఉపయోగించి 'అన్న' చక్కబెడుతున్నాడని కాకినాడ కోడై కూస్తోంది.

# సురుచి ఫుడ్స్ కృషి అభినందనీయం

**సినీనటుడు చిరంజీవి ప్రశంస**

మండపేట : తూర్పు గోదావరి జిల్లా తాపేశ్వరంలోని సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు కృషి అభినందనీయమని రాజ్యసభ ఎంపీ, సినీనటుడు చిరంజీవి ప్రశంసించారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్‌లో నెలకొల్పిన సర్వసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవ శిబిరాన్ని శనివారం సతీమణి సురేఖతో కలిసి సందర్శించారు. స్వామికి సురుచి ఫుడ్స్ సిబ్బంది నియమ నిష్టలతో తయారు చేసిన 500 కిలోల లడ్డూను అందజేశారు. శిబిరాన్ని సందర్శించిన చిరంజీవి దంపతులు లడ్డూ తయారీ విధానాన్ని తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. శనివారం సురుచి ఫుడ్స్ పీఆర్వో వర్మ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లాలో రెండు అడుగులు పైబడి మట్టి విగ్రహాలను నెలకొల్పిన శిబిరాలకు రూ.రెండు వేలు విలువైన 50 కిలోల లడ్డూలను జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేశామన్నారు.



హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లో నవరాత్రి ఉత్సవ శిబిరాన్ని సందర్శిస్తున్న చిరంజీవి దంపతులు

# లారీ ఢీకొని యువకుడికి గాయాలు

**రహదారిపై లారీల రాకపోకల నిలిపివేత**

శంఖవరం (ప్రత్తిపాడు) : రౌతులపూడి మండలం శృంగవ రం సమీపంలో స్థానిక యువకుడిని లారీ ఢీకొట్టిన సంఘటనతో శంఖవరంలో పలు వురు యువకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రహదారిపై లారీల రాకపోకలను అడ్డుకున్నారు. సుమారు 3 గంటల సేపు లారీల రాకపోకలు నిలిచిపోయాయి పోలీసులు రంగ ప్రవేశం చేసి రెండు లారీలను అదుపులోకి తీసుకుని అన్నవరం స్టేషన్‌కు తరలించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో సంఘటన సద్దుమణిగిం ది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నా యి. శంఖవరంకు చెందిన సలాది విజయ్ అ నే యువకుడు ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా శృంగవరం దగ్గరలో వెనుకనుంచి వస్తున్న క్వారీ మెటీరియల్ ను తరలిస్తున్న ఒక లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో విజయ్ తీవ్రగాయాలపాలై పక్కనున్న పొదల్లో పడిపోయాడు. స్థానిక యువత ఆగ్రహించి ఆందోళనకు దిగా రు. సుమారు 3గంటల సేపు రాకపోకలు స్తం భించిపోయాయి. అన్నవరం పోలీసులు వ చ్చి బాధితుడిని గుర్తించి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. రెండు లారీలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. బాధితుడు విజయ్‌కు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనకు తెరపడింది.

# ఆడనే వదిలేశారు


అనాథ శిశువు

- పాఠశాల ఆవరణలో వెలుగుచూసిన శిశువు
- గమనించిన విద్యార్థి ద్వారా పెద్దలకు సమాచారం
- పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- వైద్య పరీక్షల అనంతరం కాకినాడ శిశు మందిర్‌కు తరలింపు

*మానవత్వం మంట గలిసిందో.. ఆడ శిశువు భారమని తానూ ఒక ఆడదైనా అమ్మే వదిలేసిందో.. భర్త, అత్తమామల పోరు పడలేక తప్పక వద్దనుకుందో.. మరే కారణమో.. మరెవరో ఓ ఆడ పసికందును తుప్పల్లో విసిరి వదిలించుకున్నారు.*

*పుట్టీ పుట్టగానే అమ్మ వెచ్చటి స్పర్శ కోసం తడుముకోవాల్సిన ఆ లేలేత కాళ్లు, చేతులు ఎన్ని చీమలు, దోమలు, ఇతర జీవులు హాని చేయకుండా కాపు కాసుకున్నాయో.. తన ఉనికి వెలుగు చూసే వరకు ఎంత నరకం అనుభవించిందో..*

గంగవరం (రంపచోడవరం) :

రంపచోడవరం ఏజెన్సీ డివిజన్ గంగవరం మండలం కొత్తాడ పంచాయతీ ఎర్రంపాలెం గిరిజన గ్రామంలో శనివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. మండల కేంద్రానికి సుమారు ఆరు కిలో మీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో ఎర్రంపాలెం గిరిజన గ్రామం ఉంది. గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఓ గుర్తు తెలియని ఆడ శిశువు కనిపించింది. శనివారం జస్వంత్ అనే మూడో తరగతి విద్యార్థి పాఠశాల ఆవరణలో గోంగూర కోస్తుండగా తుప్పల్లోంచి చంటి పిల్ల ఏడుపు వినిపించడంతో పెద్దలకు సమాచారం ఇచ్చాడు. ఈ సమాచారం మేరకు పాఠశాల సమీపంలో ఉన్న గిరిజన మహిళలు యువకులు పాఠశాలకు చేరుకొని పరిసరాలను పరిశీలించగా రక్తపు మడుగులో ఆడ శిశువు కనిపించడంతో అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. యువకుల సహాయంతో ఆ పసికందును మహిళలు బయటకు తీసి రక్షించారు. ఎర్రంపాలెం గ్రామానికి చెందిన మునగాడ వరలక్ష్మి అనే మహిళ అక్కున చేర్చుకుని ఆ శిశువును పెంచుకునేందుకు ముందుకువచ్చి సేవలు అందించారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తాడ సర్పంచ్ కారం పరమేశ్వరరావు, ఉపసర్పంచ్ వెంకటలక్ష్మి మహిళలు ఆ శిశువును పరిశీలించి వైద్య సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. ఈ సమాచారం అందుకున్న పిడతమామిడి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది కారం చామంతి, నర్సాయమ్మ ఎర్రంపాలెం గ్రామానికి చేరుకుని ఆ శిశువును పరిశీలించి స్థానిక పీహెచ్‌సీకి తరలించగా వైద్యులు భవానీశంకర్ వైద్య సేవలు అందించారు. పీహెచ్‌సీలో హీట్‌బాక్స్‌లో ఉంచిన శిశువును స్థానిక ఎస్సై రామలింగేశ్వరరావు, ఐసీడీఎస్ సీడీపీఓ జి.ఉష, సూపర్‌వైజర్ అనంతలక్ష్మి పరిశీలించి శిశువు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కాకినాడ శిశు మందిరానికి తరలిస్తామని సీడీపీఓ ఉష తెలిపారు. పీహెచ్‌సీలో వైద్య సేవలు పొందిన పసికందును తహసీల్దార్ చిన్నారావు, ఎస్సై రామలింగేశ్వరరావు పరిశీలించారు. తొలుత ఎర్రం పాలెం గ్రామంలో పసికందు లభ్యమైన సంఘటన ప్రాంతాన్ని ఎస్సై పరిశీలించారు. కేసు నమోదు చేశారు.


పసికందును శుభ్రపరుస్తున్న దృశ్యం


పసికందును సీడీపీఓకు అప్పగిస్తున్న తహసీల్దార్, ఎస్సై

## పోలవరం కాలువలో పడి వ్యక్తి మృతి


కాలువలో జారిపడి మృతి చెందిన ఈశ్వరుడు

ఏలేశ్వరం : మండల పరిధిలోని పెద్దనాపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు పోలవరం కాలువలో పడి శనివారం ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం పెద్దనాపల్లి గ్రామంలోని పోలవరం కాలువలో అదే గ్రామానికి చెందిన భీశెట్టి ఈశ్వరుడు (46) బహిర్భూమికి వెళ్లి కాలువలోకి జారిపడి మృతి చెందాడు. అతనికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఎస్సై అప్పలనాయుడు సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రత్తిపాడు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## హోల్‌సేల్ దుస్తుల దుకాణంలో అగ్నిప్రమాదం

రూ.3లక్షల ఆస్తినష్టం


ప్రమాద వివరాలు తెలుసుకుంటున్న అగ్నిమాపక సిబ్బంది

**పిఠాపురం టౌన్ :** స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న చెరుకుల కాల్వ సమీపంలో అంబికా హోటల్ పక్కనున్న శ్రీదుర్గా క్లాత్ స్టోర్స్ హోల్‌సేల్ దుస్తుల దుకాణంలో శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించి సుమారు రూ.3లక్షల ఆస్తినష్టం జరిగింది. వినాయక చవితిని పురస్కరించుకుని దుకాణంలో పూజలు చేసిన అనంతరం వెలిగించిన దీపం ఆర్పేయకుండా అలాగే వదిలేసి దుకాణం మూసివేయడంతో ఈ ప్రమాదం సంభవించినట్టు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. దొడ్డి నాగేంద్రకుమార్‌కు చెందిన ఈ దుకాణంలో ఉన్న దుస్తులు చాలా వరకు కాలిపోయాయి. సుమారు రూ.3 లక్షల వరకు నష్టం కల్గినట్టు బాధితుడు చెబుతున్నప్పటికీ అగ్నిమాపక సిబ్బంది మాత్రం ఆస్తినష్టం రూ.1.75 లక్షలు అని అంచనా వేసినట్టు తెలిపారు. మరో రూ.4లక్షల దుస్తులు కాలిబడిద కాకుండా రక్షించామన్నారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే మంటలను అదుపులోకి తీసుకొచ్చామన్నారు. అగ్నిమాపక దళాధికారి డి.రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు.

## 140 కిలోల గంజాయితో నలుగురి అరెస్టు

రెండు వాహనాలు స్వాధీనం


రాజవొమ్మంగిలో పోలీసులకు పట్టుబడిన గంజాయితో పాటు నిందితులు

రాజవొమ్మంగి (రంపచోడవరం) :
రెండు వాహనాల్లో 140 కిలోల గంజాయి తరలిస్తూ శనివారం రాజవొమ్మంగి పోలీసులకు నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వీరిని అరెస్టు చేసి వారి వద్ద గల ఐదు మూటల గంజాయితో పాటు బొలేరో వాహనం, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక సీఐ వెంకట త్రినాథ్, ఎస్సై రవికుమార్ అందజేసిన వివరాలు ఇలా వున్నాయి. వాహన తనిఖీల్లో భాగంగా మండలంలోని ఎర్రంపాడు జంక్షన్ వద్ద కాపుకాసిన స్థానిక పోలీసులకు ప్రధాన రహదారిపై బొలేరో వాహనం, ఆటోల్లో తరలిపోతున్న గంజాయి పట్టుబడింది. దీని విలువ సుమారు రూ.2.80 లక్షలు ఉంటుంది. గంజాయి విశాఖ జిల్లా జీకే వీధి, ధారకొండ ప్రాంతం నుంచి ప్రత్తిపాడు వద్ద కిర్లంపూడికి తరలిపోతోంది. గంజాయితో పాటు పట్టుబడిన వారిలో ఇద్దరు మైనర్లతో పాటు ఒరిస్సా కుర్మాను జంక్షన్‌కు చెందిన శెట్టి జగన్నాథం (33), జీకే వీధికి చెందిన కిల్లో రాము (21) వున్నారు. వీరు సరెండర్డ్ నక్సలైట్స్ కోటాలో హోంగార్డులుగా ఎంపికై విశాఖపట్నంలో ఉద్యోగం చేస్తున్నారు. కాగా గత 20 రోజులుగా వీరు విధులకు గైర్హాజరులో ఉన్నారు. స్థానిక వీఆర్వో చలుమర్తి మహాలక్ష్మి, వీఆర్‌ఏ కొచ్చ భూలక్ష్మి, స్థానిక వైద్యాధికారి వంశీ సమక్షంలో మధ్యవర్తుల రిపోర్టుతో కేసు ఫైల్ చేశారు. ఈ దాడిలో స్థానిక సీఐ వెంకట త్రినాథ్, ఎస్సై రవికుమార్‌లతో పాటు ఏఎస్‌ఐ సత్యనారాయణ, హెచ్‌సీ ప్రసాద్, సిబ్బంది మదన్, శివ, ప్రసాద్, శ్రీనివాస్ వున్నారు.

## రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి


గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

**పిఠాపురం టౌన్ :** స్థానిక రైల్వే స్టేషన్‌లో రెండో నంబర్ ప్లాట్ ఫాం వద్ద వున్న రైల్వే ట్రాక్ వద్ద గుర్తు తెలియని మృతదేహాన్ని స్టేషన్ సిబ్బంది శనివారం గుర్తించారు. విశాఖపట్నం నుంచి విజయవాడ వైపు వెళ్లే రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్టు రైల్వే పోలీసులు తెలిపారు. సుమారు 60 సంవత్సరాల వయస్సు కల్గిన చామనఛాయి రంగుతో తెల్ల జుట్టు, గోధుమ రంగు డ్రాయర్‌తో ఉన్నట్టు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు తమకు సమాచారం అందించాలని సామర్లకోట రైల్వే పోలీసులు కోరారు. రైలు నుంచి జారిపడి మృతిచెంది ఉంటాడని తాము భావిస్తున్నామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి శవపరీక్ష నిమిత్తం తరలిస్తున్నట్టు చెప్పారు.

# ఆర్మీ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

కడియం : విజయనగరం రాజీవ్‌గాంధీ స్పోర్ట్స్ స్టేడియంలో అక్టోబరు 6 నుంచి 17వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే ఆసక్తి ఉన్న అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తామని ఎంపీడీవో కె.సూర్యనారాయణమూర్తి తెలిపారు. కాకినాడ సెట్రాజ్ ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణకు ఎంపికలు జరుగుతాయన్నారు. పదో తరగతి, ఆపైన విద్యార్హతలు, మార్కుల జాబితా, ధ్రువీకరణ పత్రాలతో ఎంపికలకు హాజరు కావాలన్నారు. ఈ నెల 31న అమలాపురం టీటీడీసీలో, వచ్చేనెల 1న ధవళేశ్వరం స్వాయర్‌బోర్డు కార్యాలయం వద్ద, సెప్టెంబర్ 4న రంపచోడవరం యూత్ ట్రెయినింగ్ సెంటర్ వద్ద, 5న కాకినాడ జిల్లా క్రీడాస్టేడియం వద్ద శిక్షణకు ఎంపికలు ఉంటాయని వివరించారు. సోల్జర్ టెక్నికల్ (ఏవియేషన్, ఏవియేషన్ ఎగ్జామినర్, సోల్జర్ నర్సింగ్, సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ ట్రేడ్‌మెన్ (ఆల్ ఆర్మ్స్), సోల్జర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్ పోస్టులకు ప్రస్తుతం నోటిఫికేషన్ ప్రకటించారని ఎంపీడీవో వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు సెట్రాజ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు.

## వచ్చేనెల 6న అర్క్స్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం సిటీ) : హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ ఆధ్వర్యంలో వచ్చేనెల ఆరో తేదీన అర్క్స్ కళాశాల జేకేసీలో ప్రాంగణ ఎంపిక జరుగు తాయని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్ స్వామి శనివారం తెలిపారు. ఆర్‌అండ్‌డీ, క్యూసీ, క్యూఏ, క్యూసీ లాబ్‌లలో పురుష అభ్యర్థులకు మాత్రమే ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. దీనికి బీఎస్సీ, ఎంఎస్సీ, ఎంఫార్మా, బీఫార్మా, ఇంటర్మీడియట్ (2014 నుంచి 2017 మధ్య) విద్యార్హత గలవారు అర్హులన్నారు. అభ్యర్థులు విద్యార్హత జెరాక్స్ కాపీలు, ఫొటో, బయోడెటాతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు జేకేసీ కో ఆర్డినేటర్‌ను 0883–2474434లో సంప్రదించాలన్నారు.

## రేపు బీఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారుల సమావేశం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం సిటీ) : బీఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారుల సమావేశం ఈ నెల 28న జరుగుతుందని ఆ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ వల్లా శివభాస్కర్ శనివారం తెలిపారు. కోటగుమ్మం వద్దనున్న జీఎం టెలికాం కార్యాలయంలోను, జిల్లాలోని అన్ని డివిజనల్ ఇంజనీర్ వారి ప్రాంతీయ కార్యాలయాల్లోను ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందన్నారు.

## చలో విశాఖకు రేపు విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు

జగ్గంపేట : తెలంగాణ తరహాలో కాంట్రాక్టు ఉద్యోగులను ఏపీ విద్యుత్ సంస్థల్లో విలీనం చేయాలని కోరుతూ చలో విశాఖపట్నం పేరిట సోమవారం ఏపీఈపీడీసీఎల్ సీఎండీని కలిసేందుకు భారీగా తరలివెళ్లనున్నట్టు విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సంఘ జేఏసీ జిల్లా నాయకుడు ఎ.సుదర్శన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం ర్యాలీగా విశాఖలో సీఎండీని కలిసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తామన్నారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నవంబరు 5న ఎన్‌టీఎస్‌ఈ


*డీఈవో అబ్రహం*

భానుగుడి (కాకినాడ) : నవంబరు 5న జాతీయస్థాయి ఎన్‌టీఎస్‌ఈ (నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్) నిర్వహిస్తున్నట్లు డీఈవో ఎస్.అబ్రహం శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో అన్ని యాజమాన్యాల్లోని పదో తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబరు 18లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని, చలానాలను సెప్టెంబరు 20లోగా డీఈఓ కార్యాలయానికి అందివ్వాలన్నారు. ప్రభుత్వ పరీక్షల కార్యాలయం వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్ఈఏపీ.ఓఆర్‌జీ నుంచి పొందాలని డీఈవో పేర్కొన్నారు.

## రేపు ప్రజావాణి రద్దు

కాకినాడ సిటీ : కలెక్టరేట్‌లో ఈ నెల 28వ తేదీ సోమవారం నిర్వహించే మీ కోసం ప్రజావాణిని రద్దు చేసినట్టు కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వ తేదీన కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ ఎన్నికల సందర్భంగా ప్రజావాణి రద్దు చేశామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని, వ్యయప్రయాసలతో కలెక్టరేట్‌కు రావద్దని కోరారు.

## భవిష్యం



**మేషం:** పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

**వృషభం:** కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

**మిథునం:** పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

**కర్కాటకం:** దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

**సింహం:** నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

**కన్య:** వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

**తుల:** దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

**వృశ్చికం:** వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.


**మకరం:** ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**కుంభం:** రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

**మీనం:** వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.


– సింహంభట్ల సుబ్బారావు

## అంబాజీపేట కొబ్బరి మార్కెట్



| కొబ్బరి రకం | ధర (రూ.లలో) |
|---|---|
| కొత్త కొబ్బరి (క్వింటాల్) | 9,000 – 9,400 |
| కొత్త కొబ్బరి (రెండో రకం) | 8,000 |
| **కురిడీ కొబ్బరి (పాతవి)** | |
| గండేరా (వెయ్యి) | 10,000 |
| గటగట (వెయ్యి) | 6,000 |
| **కురిడీ కొబ్బరి (కొత్తవి)** | |
| గండేరా (వెయ్యి) | 9,000 |
| గటగట (వెయ్యి) | 5,500 |
| **నీటికాయ** | |
| పాత (ముక్కుడు) కాయ (వెయ్యి) | 7,800 – 8,000 |
| కొత్త (పచ్చి) కాయ (వెయ్యి) | 8,000 – 8,300 |
| కొబ్బరి నూనె (15 కిలోలు) | 2,180 |
| ఒక కిలో | 160 |

## తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.
సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

**గదుల వివరాలు:**
ఉచిత గదులు–ఖాళీ లేవు, రూ.50 గదులు –ఖాళీ లేవు,
రూ.100 గదులు–ఖాళీ లేవు, రూ.500 గదులు–ఖాళీ లేవు

**సేవలు**
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు,
వసంతోత్సవం – ఖాళీ లేవు, ఆర్జిత బ్రహ్మోత్సవం–ఖాళీ లేవు

ఓం నమో వేంకటేశాయ

## ఆక్వా మార్కెట్


*వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)*

| | | | |
|---|---|---|---|
| 20 కౌంట్ | 620 | 46–47 ॥ | 370 |
| 25 ॥ | 520 | 50 ॥ | 360 |
| 30 ॥ | 450 | 51–60 ॥ | 330 |
| 32 ॥ | 430 | 63–70 ॥ | 310 |
| 40 ॥ | 410 | 73–80 ॥ | 290 |
| 42 ॥ | 390 | 83–90 ॥ | 270 |
| 43–45 ॥ | 380 | 93–100 ॥ | 250 |

## రావులపాలెం అరటి మార్కెట్

| రకం (గెల రూ.ల్లో) | కనిష్ఠ | గరిష్ఠ |
|---|---|---|
| కర్పూర | 150 | 450 |
| చక్కెరకేళీ (తెలుపు) | 150 | 400 |
| బుషావళి | 100 | 300 |
| బొంత (కూర అరటి) | 200 | 300 |
| అమృతపాణి | 200 | 430 |
| చక్కెరకేళీ (ఎరుపు) | 300 | 600 |

## అన్నవరం సమాచారం



అన్నవరం : సత్యదేవుని ఆలయానికి ఆదివారం వచ్చే భక్తులకు స్వామి దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 50, ఇతర సత్రాల్లో వంద గదులు ఖాళీ ఉన్నాయి. స్వామిని శనివారం 15 వేల మంది దర్శించుకున్నారు. స్వామి వ్రతాలు 1,859 జరిగాయి. 23 మంది భక్తులు సత్యదేవుని నిత్యకల్యాణం చేయించుకున్నారు. సత్యదేవుని నిత్యాన్నదానపథకానికి రూ.1.94 లక్షలు విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.15 లక్షలు ఆదాయం సమకూరింది.

మే హెల్ప్‌యూ ఫోన్ నెంబర్:
08868–239999
రిసప్షన్ ఫోన్ నెంబర్: 08868–238163

## బుల్లితెర

W

### సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

| | |
|---|---|
| ఉ.06.30 | సత్యవాక్యం |
| ఉ.07.00 | న్యూస్ 360 |
| ఉ.07.30 | కేఎస్‌ఆర్ లైవ్ షో |
| ఉ.09.00 | రీజనల్ న్యూస్ |
| ఉ.09.30 | కాకినాడ ఎలక్షన్ |
| ఉ.10.00 | సాక్షి న్యూస్ |
| ఉ.10.30 | కాకినాడ ఎలక్షన్ |
| ఉ.11.30 | కాకినాడ ఎలక్షన్ |
| మ.02.30 | కెరీర్ ప్లస్ |
| సా.04.30 | కాకినాడ ఎలక్షన్ |
| సా.05.00 | స్పీడ్ న్యూస్ |
| సా.05.30 | జనపథం |
| సా.06.30 | పండగ వేళ |
| రా.07.30 | స్టార్ స్టార్ |
| రా.08.00 | మనసులో మాట |
| రా.09.00 | న్యూస్ 360 |
| రా.10.30 | సదరన్ స్పైస్ |

### టీవీలో ఈరోజు సినిమాలు



**జెమిని మూవీస్**
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి




**మూవీస్ నౌ**
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




**హెచ్‌బీవో**
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.




**స్టార్ మూవీస్**
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



**మా మూవీస్**
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



**జీ సినిమా**
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

## తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 31.5°/ కనిష్టం : 25.7°

**నేడు :** తేలికపాటి గాలులతో ఓ మోస్తరు వాన కురవొచ్చు. ఉదయం వేడిగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమౌతుంది. గరిష్టం : 31డి. కనిష్టం:26 డి.

**రేపు :** పలుచోట్ల వర్షం పడవచ్చు. ఆకాశం మేఘావృత మౌతుంది. ఉదయం వాతావరణం సౌకర్యంగా ఉంటుంది. గరిష్టం : 32 డి. కనిష్టం : 27 డి.


**మంగళవారం :** పలుమార్లు వాన పడొచ్చు. తేలికపాటి గాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృమౌతుంది. గరిష్టం : 33 డి. కనిష్టం : 27 డి.

## మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది.
2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.
విచారణ కౌంటర్ 0883, 2487009
స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.
2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.
విచారణ కౌంటర్ : 0883–2004002

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, కంబాలచెరువు - గంగాధర్ : 80999 95559, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745



# కొలువుదీరిన బొజ్జ గణపయ్య



కేవీఆర్ స్వామి రోడ్డులో శివపార్వతులతో గణపతి



టౌన్‌హాలు వద్ద జనపనారతో వినాయకుడు



టి.నగర్‌లో ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



రాజేంద్రనగర్‌లో వినాయక విగ్రహం



రాజానగరం 'సాక్షి' కార్యాలయంలో..

- చవితి ఉత్సవాలు ప్రారంభం
- గణనాథులకు ప్రత్యేక పూజలు
- తరలివచ్చిన భక్తులు

రాజమహేంద్రవరం కల్చరల్ :

గణపతి నవరాత్ర ఉత్సవాలు వైభవంగా నగరమంతా కొనసాగుతున్నాయి. రాజమ హేంద్రి గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పుష్కరాలరేవు వద్ద 21,116 రాగి కలశాలతో ఏర్పాటు చేసిన సుమారు 20 అడుగుల వైష్ణవ గణపతి విగ్రహాన్ని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. జలం సేకరించడానికి ఉపయోగించే కలశాలతో తయారు చేసిన గణపతి విగ్రహాన్ని పూజించడం వలన రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షురాలు, వైఎస్సార్ సీపీ కేంద్ర పాలకమండలి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు.

**నాళం భీమరాజు సందులో..**

167 ఏళ్ల చరిత్ర కలిగిన నాళం భీమరాజు వీధిలోని సిద్ధి లక్ష్మీగణపతి ఆలయంలో ఏకాదశ రుద్రాభిషేకం, గణపతిహోమం, గరికపూజ నిర్వహించారు. ప్రకాశ్ నగర్ రెండు పార్కులోని వరసిద్ధి వినాయక ఆలయంలో ఉదయం గణపతి సహస్రం, సాయంత్రం లలితాసహస్ర నామ పారాయణ జరిగాయి. కొంతమూరులోని శ్రీవల్లభ గణపతి ఆలయంలోఉదయం గణపతి సహస్రనామపారాయణలు జరిగాయి.

**స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో..**

సాయిగణేశ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నందివాడవారి వీధిలో జరుగుతున్న చవితి ఉత్సవాలలో భాగంగా, శనివారం సామూహిక లలితాసహస్ర నామ పారాయణ జరిగాయి. టి.నగర్‌లో జిల్లా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతికి విశేష పూజలు నిర్వహించారు. ఆర్యాపురం సత్యనారాయణ స్వామి ఆలయం పక్కసందులో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కాటవరం రాజు ఆధ్వర్యంలో నవరాత్ర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కందుకూరి వీరేశలింగం పురమందిరం వద్ద సుమారు 450 కేజీల జనపనార, స్వచ్ఛమైన మట్టితో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుంటున్నారు.దేవీచౌక్‌లో గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాణిపాకం గణపతి విగ్రహాన్ని నెలకొల్పారు.

**గణపతి ఎక్కడో లక్ష్మి అక్కడే..**

తొలిపూజలు అందుకునే గణపతి ఎక్కడ ఉంటాడో, లక్ష్మీదేవి అక్కడ స్థిరనివాసం ఏర్పరుచుకుని ఉంటుందని మహాలక్ష్మీ సమేత చిన్న వేంకన్నబాబు స్వామి వారి పీఠాధిపతి చిన్న వేంకన్నబాబు అన్నారు. పీఠంలో గణపతిని 108 సాలిగ్రామాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.




లక్ష్మీవారపుపేటలో పెసలు, సోయాగింజల గణపతి



కంబాలచెరువు వెంకటేశ్వరస్వామి మఠం వద్ద..



లక్ష్మీవారపుపేటలోని ముత్యాల గణపతి



మహాలక్ష్మీపీఠంలో సాలిగ్రామాలతో ..

## శత'గోటి' దండాలు



గోటితో రూపొందించిన గణేశ్ చిత్రం (అంతరచిత్రం) రవి పరస

రాజమహేంద్రవరం కల్చరల్ : ప్రముఖ నఖచిత్ర కారుడు రవి పరస.. గణనాథునికి శత'గోటి' వందనాలు సమర్పించారు. వినాయక చవితిని పురస్కరించుకుని గోటితో గణనాథుడి బొమ్మలను అద్భుతంగా వేశారు.

## గణేష్ విగ్రహాల నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు



విజయ రామరాజు, ఇన్‌చార్జి సబ్ కలెక్టర్

కోటగుమ్మం : గణేష్ విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని రాజమహేంద్రవరం ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ వి.విజయరామరాజు కోరారు. గణేష్ విగ్రహాల నిమజ్జనంపై స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్, ఇరిగేషన్, అగ్నిమాపక, మత్స్యశాఖ, కార్పొరేషన్, వైద్య, విద్యుత్, సమాచార శాఖలు, పీడీవోలు, తహసీల్దార్లతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ప్లాస్టరాఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాలు నిమజ్జనానికి వస్తే తప్పనిసరిగా అపరాధం వసూలు చేయాలన్నారు. వాటిని ముందుగానే గుర్తించాలని కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సెప్టెంబర్ 2, 3, 4 తేదీల్లో గోదావరి గట్టు, మార్కండేయస్వామి గుడి ఇసుకర్యాంపు వద్ద నిమజ్జనానికి ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. బాగా ఎత్తు ఉన్న విగ్రహాలను (15 అడుగులకు పైగా) కాతేరు వద్ద నిమజ్జనం చేసుకోవాలన్నారు. నగరంలో ఈ ఏడాది 1300 వరకూ విగ్రహాలు ఏర్పాటు చేసినట్టు సమాచారం వచ్చిందన్నారు. నిమజ్జనానికి తీసుకువచ్చే విగ్రహాలకు ఆయా ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నిమజ్జనం చేసిన భక్తుల స్నానాల కోసం పుష్కరాల రేవులో ఏర్పాటు చేస్తామన్నారు. కోటిలింగాల రేవు, గౌతమ ఘాట్, సరస్వతీ ఘాట్లలో నిమజ్జనాలకు అనుమతులు ఇవ్వడం లేదన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు

దానవాయిపేట : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీలక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 4వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, జిల్లా అధికార ప్రతినిధి మేడపాటి షర్మిలా రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ బొంతా శ్రీహరి వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవాలను ప్రారంభించి ఈ ఏడాదితో 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. బళ్లా శ్రీనివాస్, గిరడా రవి కుమార్, సరేపల్లి శ్రీనివాస్, గుత్తుల బలరామ్, బాషా పాల్గొన్నారు.



వినాయకుడిని దర్శించుకున్న షర్మిలా రెడ్డి

## మట్టి గణనాథులకు ఎఫ్‌ఎం రేడియో లడ్డూలు

**కంబాలచెరువు (రాజమహేంద్రవరం సిటీ) :** ఉభయ గోదావరి జిల్లా ల వాసులకు ఉల్లాసంగా ఉత్సాహంగా సంగీతాన్ని అందిస్తున్న ఎఫ్‌ఎం రేడియో ఆధ్వర్యంలో జిల్లాలో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహాలకు లడ్డూ పంపిణీ చేస్తున్నట్టు స్టేషన్ హెడ్ శ్రీనివాస్ నిహార్ శనివారం తెలిపారు. తాపేశ్వరంలోని సురుచి ఫుడ్స్ సహకారంతో సింగంశెట్టి ఇంటీరియర్స్, శ్రీకార్తికేయ ట్రేడింగ్ సౌజన్యంతో 25 కేజీల రెడ్ గణేశ్ లడ్డూను బహూకరిస్తున్నామన్నారు.అంతేగాకుండా రేడియో జాకీలతో హంగామా చేస్తూ బహుమతులను అందజేస్తున్నామని చెప్పారు. నిర్విరామంగా జరిగే ఈ కార్యక్రమంలో ఎవరైతే మట్టి వినాయక విగ్రహాలతో మంటపాలు నిర్మిస్తారో వారి వాట్సాప్ నంబర్ 99858446 688కు వివరాలు పంపితే లడ్డూలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్జే.మురళి, శ్రీనుమామ, బుచ్చిబాబు, వంశీ పాల్గొన్నారు.



గణేశ్ మండపానికి లడ్డూ అందజేస్తున్న ఎఫ్‌ఎం రేడియో నిర్వాహకులు

# పెరుమాళ్లపురంలోనూ బైపాస్ వేయాలి

- రోడ్డు విస్తరణ పేరుతో గృహాలు కూల్చివేస్తే సహించం
- సర్వే అధికారులకు తేల్చిచెప్పిన వైఎస్సార్ సీపీ నాయకులు

**తొండంగి (తుని):**

తీరప్రాంత వాసులకు నష్టం కలగకుండా ప్రత్యేక బైపాస్ రోడ్డు నిర్మించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. ప్రజాభిప్రాయ సేకరణలో వారీ విషయాన్ని అధికారులకు తేల్చి చెప్పారు. బీచ్ రోడ్డు విస్తరణపై ఆర్‌అండ్ బీ డెప్యూటీ ఇంజినీర్ వై.రవీందర్ ఆధ్వర్యంలో సాత్రా సంస్థ సర్వే బృందం ప్రతినిధులతో కలిసి పెరుమాళ్లపురం పంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. వాకలపూడి లైట్ హౌస్ నుంచి అన్నవరం వరకూ 43 కిలోమీటర్ల పొడవునా సుమారు 70 మీటర్ల వెడల్పుతో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణకు అధికారులు సర్వే పూర్తిచేశారని డీఈ వివరించారు. కాకినాడ రూరల్ మండలంలోని సూర్యారావుపేట, పోలవరం, నేమాం,యు.కొత్తపల్లి మండలంలోని ఉప్పాడ, అమరవల్లి, యు.కొత్తపల్లి, శీలంవారిపాలెం, మాచవారిపాలెం, హవల్దారిపూడి, మల్లివారితోట, శ్రీరాంపురం, తొండంగి మండలంలోని రాజీవ్‌నగర్, పాతచోడిపల్లిపేట, తలపంటిపేట, పెరుమాళ్లపురం, ఆవులమంద, బుచ్చియ్యపేట, గొర్సపాలెం, వాకదారిపేట, శృంగవృక్షంపేట, కొత్తపాకలు, ఒంటిమామిడి, తొండంగి, శృంగవృక్షం, ఎ.కొత్తపల్లి, అన్నవరం గ్రామాల్లో సుమారుగా 382 ఇళ్లు, 21 ప్రభుత్వ భవనాలు, ఆలయాలు, ఇతర ఆస్తులను తొలగించాల్సి ఉంటుందని ఈ సర్వేలో గుర్తించారు. యు.కొత్తపల్లి, కాకినాడ రూరల్ మండలాల్లో పదిలోపు ఇళ్లను మాత్రమే తొలగించాల్సి ఉండగా ఒక్క పెరుమాళ్లపురం పంచాయతీలోనే అత్యధికంగా 194 ఇళ్ల తొలగించాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. దీనిపై గ్రామస్తులంతా పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.



బైపాస్ వేయాలని అధికారులకు వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

### పెరుమాళ్లపురంలో బైపాస్ వేయాలి

ఎన్నో ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న తాము రోడ్డు విస్తరణతో జీవనాధారాలు కోల్పోతామని పెరుమాళ్లపురం వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు కొయ్యా శ్రీనుబాబు, యాదాల రాజబాబు, కాలిన అప్పారావు మాట్లాడుతూ యు.కొత్తపల్లి, తొండంగి తదితర ప్రాంతాల్లో మాదిరిగానే గ్రామానికి ఇబ్బంది లేకుండా పెరుమాళ్లపురంలోకూడా బైపాస్ వేయాలని కోరారు. దండువారి పుంత ప్రాంతంలో బైపాస్ రోడ్డు వేస్తే ఎవరికీ ఇబ్బంది ఉండదన్నారు. ఈ ప్రతిపాదనకు టీడీపీ నాయకుడు కాలిబోయిన చంద్రరావు తదితరులు కూడా మద్దతు పలికారు. ఈ మేరకు ఒక వినతిపత్రాన్ని ఆర్‌అండ్ బీ డీఈ రవీందర్‌కు అందజేశారు.

## మార్కెట్లోకి నెక్స్ట్ జనరేషన్ వెర్నా కారు విడుదల



నెక్స్ట్ జనరేషన్ వెర్నా కారును మార్కెట్‌లోకి విడుదల చేసి కస్టమర్‌కు తాళం అందజేస్తున్న పారిశ్రామికవేత్త శ్రీనివాస్

**ఆల్కాట్ తోట (రాజమహేంద్రవరం సిటీ) :** 'నెక్స్ట్ జనరేషన్ వెర్నా' కారును నగరంలో శనివారం ఆవిష్కరించారు. స్థానిక లక్ష్మీ హ్యుండాయ్ కార్ షోరూమ్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త సూరవరపు శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ కారును మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈ కొత్త వెర్నా కారులో అత్యాధునిక ఫీచర్స్ ఉన్నాయన్నారు. సన్‌రూఫ్, ఆరు ఎయిర్ బ్యాగ్స్, టచ్‌స్క్రీన్ , వాయిస్ కమాండర్, ప్రాజెక్టర్ హెడ్‌లాంప్స్, మూడేళ్ల అన్ లిమిటెడ్ కిలోమీటర్ల వారంటీతోపాటు, హ్యుండాయ్ ఆటోప్లే సిస్టమ్ కూడా ఉన్నాయని వివరించారు. ఈవెర్నా పెట్రోలు వెర్షన్ ధర రూ.7.99 లక్షల నుంచి, డీజిల్ కారు ధర రూ.9.19 లక్షల నుంచి అందుబాటులో ఉన్నాయన్నారు. పెట్రోలులో ఆరు మోడల్స్, డీజిల్‌లో ఆరు మోడల్స్ ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ శ్రీకర్, వర్మ, సర్వీస్ మేనేజర్ దివాకర్, గోపి, సేల్స్ స్టాఫ్ పాల్గొన్నారు.

## 'ఆదిత్య'లో టెక్ ఫెస్ట్ వేద - 2కే పోస్టర్ విడుదల



పోస్టర్‌ను విడుదల చేస్తున్న వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డి తదితరులు

**గండేపల్లి (జగ్గంపేట) :** సూరంపాలెంలోని ఆదిత్య క్యాంపస్‌లో నిర్వహించే జాతీయస్థాయి టెక్ ఫెస్ట్ వేద – 2కే పోస్టర్‌ను ఆవిద్యాసంస్థల వైస్ చైర్మన్ ఎన్. సతీష్‌రెడ్డి విడుదల చేశారు. సెప్టెంబర్ 15, 16 తేదీలలో టెక్ ఫెస్ట్ వేద – 2కే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ప్రజెంటేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారంతోపాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ మేడపాటి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ టీకే రామకృష్ణారావు, ఆదిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా వాసి అదృశ్యం

**అమలాపురం రూరల్ :** ఉద్యోగరీత్యా అమలాపురంలో ఉంటున్న గుంటూరు జిల్లా పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువుకు చెందిన అల్లు సంజీవరెడ్డి (24) అదృశ్యమయ్యాడు. ఆరు రోజులుగా ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో అనుమానం వచ్చిన అతని తండ్రి అల్లు కోటిరెడ్డి శనివారం సాయంత్రం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. సంజీవరెడ్డి అమలాపురంలో స్వాల్ కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీలో సేల్స్ ఆఫీసర్‌గా పనిచేస్తూ ఐదు నెలలుగా అమలాపురంలోనే ఓ గది అద్దెకు తీసుకుని నివాసముంటున్నాడు. అతనితో ఉంటున్న పాశం వెంకటకృష్ణను సంజీవరెడ్డి కుటుంబ సభ్యులు అడిగారు. నాలుగు నెలల పాటు సంజీవ్‌రెడ్డి పట్టణంలోని గారపాటి వీధిలోని ఓ ఇంటిలో అద్దెకు ఉండేవాడని, పది రోజుల కిందటే తన రూమ్‌లోకి వచ్చాడని, ఈ నెల 21వ తేదీ సాయంత్రం 4 గంటలకు రూమ్ నుంచి వెళ్లినట్లు చెప్పాడు. సంజీవ్‌రెడ్డి సెల్‌ఫోన్ కాల్ డేటాను సేకరించి దర్యాప్తు ముమ్మరం చేయనున్నారు. సంజీవ్‌రెడ్డికి పెళ్లి కాలేదు. అతడి అదృశ్యంపై కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంజీవ్‌రెడ్డి అమలాపురంలో ఇంజినీరింగ్ చదువుతున్న యువతితో ప్రేమలో ఉన్నట్టు కుటుంబీకులకు సమాచారం అందింది.

## జీఎస్‌ఎల్‌లో రోబోటిక్ సర్జరీ మొబైల్ యూనిట్

**రాజానగరం :** సంప్రదాయక శస్త్ర చికిత్సల మాదిరిగా శరీరంపై పెద్దగా కోత పెట్టకుండా లోనికి పెద్ద సిజర్స్ వంటి పరికరాలను ప్రవేశ పెట్టకుండా, అసలు రోగినే తాకకుండా సర్జరీ చేయగల విధానాల్లో అత్యంత అధునాతనమైనది 'రోబోటిక్ సర్జరీ'. శనివారం సాయంత్రం స్థానిక జీఎస్‌ఎల్ వైద్య కళాశాలలో ప్రదర్శనకు ఉంచిన రోబోటిక్ సర్జరీ మొబైల్ యూనిట్ (శాశ్వత ప్రాతిపదికపై రెండు వ్యాన్లలో అమర్చిన రోబోటిక్ యూనిట్)కి సర్జన్లు, వైద్య విద్యార్థుల నుంచి అపూర్వ స్పందన లభించింది. రోబోటిక్ సర్జరీ విధానంపై సర్జన్లలో సర్జికల్ స్టూడెంట్స్‌లో అవగాహన కల్పించేందుకు డావిన్సీ కంపెనీ రోబోటిక్ సర్జికల్ మొబైల్ యూనిట్లను దేశమంతా ప్రదర్శనకు ఏర్పాటు చేస్తున్న తరుణంలో వాటి పంపిణీదారులైన వట్టికూటి టెక్నాలజీస్ సంస్థ జీఎస్‌ఎల్ వైద్య కళాశాలలో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసింది. రక్తస్రావం, నొప్పి , ఇన్ఫెక్షన్‌కు అవకాశం లేకుండా గంటలో నే రోగిని డిశ్చార్జ్ చేయగల అవకాశం ఉన్న రోబోటిక్ సర్జరీ పద్ధతులపై సర్జన్లు, సర్జికల్ స్టూడెంట్లు విశేష ఆసక్తి చూపుతున్నారని పంపిణీ సంస్థ మేనేజర్ కిరణ్‌కుమార్ తెలిపారు. రోబోటిక్ సర్జరీ అంటే రోబోలు సర్జరీ చేయడం కాదు, వాటితో సర్జన్లే సర్జరీ చేయించడమన్నారు. సర్జరీలలో 70 రకాలకు పైగా సర్జరీలు చేయగల అవకాశం ఉన్న రోబోటిక్ సర్జరీ యూనిట్లు ప్రపంచంలో నాలుగు వేలకు పైగా ఉంటే ఇండియాలో 54 వరకూ ఉన్నాయన్నారు. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్‌లో ఆరు, విశాఖపట్నంలో ఒకటి ఉన్నాయని తెలిపారు.



రోబోటిక్ సర్జరీ మొబైల్ యూనిట్‌ని పరిశీలిస్తున్న సర్జన్లు, వైద్య విద్యార్థులు

## మంతెన కేశవరాజుకు మాతృ వియోగం



మంతెన వెంకాయమ్మ (ఫైల్)

**తాడితోట (రాజమహేంద్రవరం సిటీ) :** ప్రముఖ వ్యాపారవేత్త మంతెన కేశవరాజు మాతృమూర్తి శ్రీమతి మంతెన వెంకాయమ్మ (92) గురువారం మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు. ప్రథమ కుమారుడు మంతెన రాజ్ గోపాల్ రాజు , ద్వితీయ కుమారుడు మంతెన కేశవరాజు, కుమార్తె భూపతిరాజు విజయకు మారి ఉన్నారు. కేశవరాజు హెజ్ ఇన్‌ఫ్రా సంస్థను స్థాపించి కొన్నేళ్లుగా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నారు. కేశవరాజు మాతృమూర్తి మరణవార్త తెలిసిన వెంటనే కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, నగర ప్రముఖుడు, బిల్డర్ దాట్ల బుచ్చి వెంకటపతిరాజు, సూర్య హోటల్ అధినేత మంతెన సీతారామరాజు, ఓఎన్‌జీసీ ఎంప్లాయీస్ యూనియన్ నేత కృష్ణంరాజు, హోటల్ శ్రీకన్య అధినేత సూర్యనారాయణరాజు, శ్రీకన్య కంఫర్ట్స్ పెద్దిరాజు, వీవీఎన్ రెడ్డి, ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకరరావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బైర్రాజు ప్రసాదరాజు, సీసీసీ చానల్ చైర్మన్ డాక్టర్ భాస్కరరామ్, చెరుకూరి కృష్ణాజీ, ఎం.వెంకటేశ్వరరావు, ప్రముఖ కాంట్రాక్టర్ తోట సుబ్బారావు తదితరులు వెళ్లి పరామర్శించారు.

## చెరువు తవ్వకంలో బయటపడ్డ పురాతన విగ్రహం





బయటపడ్డ పురాతన విగ్రహానికి పూజలు

**పెద్దాపురం :** స్థానిక మరిడమ్మ గుడి ఎదురుగా ఉన్న మనోజ్ చెరువులో శనివారం అభివృద్ధి పనుల్లో భాగంగా తవ్వకాలు చేపట్టారు. ఈ సమయంలో ఓ పురాతన విగ్రహం బయటపడింది. ఈ విగ్రహాన్ని స్థానికులు గట్టుపై ఉన్న చెట్టు వద్ద ఉంచి పూజలు చేశారు. మూడు రూపాల్లో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని తిలకించేందుకు భక్తులు తరలివస్తున్నారు.

## పుష్కర వనంలో వనం - మనం



విద్యార్థులతో కలిసి మొక్క నాటుతున్న మంత్రి సిద్ధా రాఘవరావు

**లాలాచెరువు (రాజానగరం) :** గోదావరి మహా పుష్కర వనంలో శనివారం నిర్వహించిన వనం – మనం కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి సిద్ధా రాఘవరావు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. స్థానిక దివ్య విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అటవీశాఖ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముద్రగడకు పెరుగుతున్న మద్దతు

## కిర్లంపూడికి భారీగా వస్తున్న కాపులు



ముద్రగడకు మద్దతు తెలుపుతున్న కాకినాడ అడ్వకేట్ జేఏసీ నాయకులు

**జగ్గంపేట :**

కాపు రిజర్వేషన్ల పోరుబాటతో వార్తల్లోకెక్కిన కిర్లంపూడికి జనం పోటెత్తుతున్నారు. కాపు నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చేపడుతున్న పాదయాత్రను నెల రోజులుగా ప్రభుత్వం నిలువరిస్తోంది. ఈ నేపథ్యంలో ఇంటి వద్ద శిబిరంలో రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరసన వ్యక్తం చేస్తున్నట్టు ముద్రగడకు రాష్ట్రం నలుమూలల నుంచి కాపు, తెలగ, బలిజ, ఒంటరి, ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు భారీగా తరలివచ్చి మద్దతు తెలియజేసి ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేస్తున్నారు. శనివారం విజయనగరం జిల్లా సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర, శ్రీకాకుళం జిల్లా రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు ముద్రగడను కలిసి మద్దతు తెలిపారు. ఆయన చేపడుతున్న ఉద్యమం న్యాయసమ్మతంగా ఉందని ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలన్నారు. కొత్తపేట నియోజకవర్గం వానపాలెం గ్రామానికి చెందిన కాపులు ముద్రగడను కలిసి మద్దతు ప్రకటించారు. జేఏసీ నాయకుడు ఆకుల రామకృష్ణ అక్కడ నుంచి వచ్చిన బండారు సూర్యనారాయణ, వెంకట సుబ్బారావు, పిండి




ఏలూరు నుంచి బస్సులో వచ్చి ముద్రగడకు మద్దతిస్తూ కిర్లంపూడిలో లెంపలేసుకుంటున్న కాపు నాయకులు

సత్తిబాబు, తదితరులను పరిచయం చేశారు. కాకినాడ అడ్వకేట్ జేఏసీ నాయకులు పేపకాయల రామకృష్ణ, తుమ్మలపల్లి ప్రసాద్, తుమ్మలపల్లి చంద్రశేఖర్, చక్కపల్లి చంటిబాబు తదితరులు ముద్రగడను కలిసి మద్దతు తెలిపారు. అలాగే ఏలూరు నుంచి బస్సులో వచ్చిన కాపు సంఘం నాయకులు ముద్రగడను కలిసి మద్దతు తెలిపి కాపు రిజర్వేషన్లపై చంద్రబాబు ప్రభుత్వం తీరును విమర్శించారు. వివిధ ప్రాంతాల నుంచి భారీగా ముద్రగడను కలిసేందుకు తరలివచ్చారు. నిరసనలో కాపు జేఏసీ నేతలు కల్వకొలను తాతాజీ, ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, గోపు అచ్యుత రామయ్య, రౌతు స్వామి, తుమ్మలపల్లి రమేష్, ఆరేటి ప్రకాష్, జీవీ రమణ, చక్కపల్లి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక డిగ్రీ విద్యార్థిని మృతి

### పాశర్లపూడి వంతెనపై నుంచి దూకి ఆత్మహత్య



భవాని

**రాజోలు :** ఇంట్లో ఆర్థిక ఇబ్బందుల వల్ల తలెత్తున్న గొడవలతో మనస్తాపానికి గురై కడలి గ్రామానికి చెందిన అప్పారి భవాని (19) పాశర్లపూడి వైనతేయ గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై లక్ష్మణరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భవాని మామిడికుదురు దీప్తి కళాశాలలో బీఏ చదువుతోంది. శనివారం ఉదయం కళాశాలకు వెళ్లిన భవాని పాశర్లపూడి వెళ్లి బోడసకుర్రు వంతెన మీద నుంచి గోదావరిలో దూకింది. దీంతో స్థానికులు భవాని కళాశాల గుర్తింపు కార్డు ద్వారా కళాశాలకు, బంధువులకు సమాచారం ఇచ్చారు. భవాని మృతదేహాన్ని వెలికి తీసి రాజోలు ఏరియా ఆస్పత్రికి పోస్టుమార్టమ్ నిమిత్తం తరలించారు. భవాని తండ్రి సత్యనారాయణ, తల్లి మహాలక్ష్మి ఆర్థిక ఇబ్బందుల వల్ల తరచూ గొడవ పడుతుండేవారని, దీంతో భవాని మానసికంగా ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడిందని ఎస్సై వివరించారు.

## కొత్త పీహెచ్‌సీల్లో 24గంటల సేవలు

### డీఎంహెచ్‌ఓ చంద్రయ్య

**గొల్లప్రోలు :** జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన 9 పీహెచ్‌సీల్లో 24 గంటల వైద్యసేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డీఎంహెచ్‌ఓ కె.చంద్రయ్య తెలిపారు. గొల్లప్రోలు పీహెచ్‌సీని శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త పీహెచ్‌సీలకు అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేస్తే నిధులు విడుదల చేస్తామన్నారు. ఎమ్మార్ వ్యాక్సిన్‌లో రాష్ట్రంలో జిల్లా 98 శాతంతో ప్రథమస్థానం పొందిందన్నారు. 11.38 లక్షల మందికి 11.09 లక్షల మందికి వ్యాక్సిన్ అందజేశామన్నారు. వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది సహకారంతో వ్యాక్సినేషన్ విజయవంతం చేశామన్నారు. రెండు మూడు రోజుల్లో వందశాతం లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. జిల్లాలో పెద్దగా సీజనల్ వ్యాధులు లేవని తెలిపారు. ఇప్పటి వరకు 9 డెంగీ కేసులు నమోదయ్యాయన్నారు. సీజనల్ వ్యాధులపై చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రత, తాగునీటిపై ప్రత్యేకచర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.



రోగులను పరామర్శిస్తున్న డీఎంహెచ్‌ఓ చంద్రయ్య

## రాజానగరంపై నిఘా నేత్రం



సీసీ కెమెరా వ్యవస్థను ప్రారంభిస్తున్న అర్బన్ జిల్లా ఎస్పీ రాజకుమారి

- సీసీ కెమెరాల ఏర్పాటు
- నేరాల నియంత్రణకు, దర్యాప్తునకు సహకరిస్తాయన్న అర్బన్ ఎస్పీ రాజకుమారి

**రాజానగరం :** రాజానగరంలో నేరాల అదుపునకు ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటుచేశామని రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ బి.రాజకుమారి తెలిపారు. స్థానికుల సహకారంతో ప్రస్తుతం ఏడు కెమెరాలు పనిచేస్తున్నాయని, త్వరలో మరో ఐదు ఏర్పాటుచేయనున్నామన్నారు. గ్రామంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరా వ్యవస్థకు పోలీసు స్టేషనును అనుసంధానం చేస్తూ ఏర్పాటుచేసిన కేంద్రాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సురక్షిత రాజానగరం, రాజమహేంద్రవరంగా తీసుకురావాలనే తాము ఈ ప్రయత్నం చేస్తున్నామని, ప్రజలు కూడా సహకరించాలన్నారు. నేరాలు జరగకుండా అదుపుచేయడానికే కాకుండా జరిగిన తరువాత నేర పరిశోధనకు సీసీ ఫుటేజీలు బాగా ఉపయోగపడతాయన్నారు. జాతీయ రహదారులపై ప్రధాన కూడళ్లలో కూడా వీటిని ఏర్పాటుచేశామన్నారు. సరైన సాక్ష్యాధారాలు లేక చాలా కేసులు వీగిపోతున్నాయన్నారు. అలాగే ఇళ్లలో దొంగతనాల నివారణకు కూడా సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామన్నారు. లాక్ట్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా గ్రామాంతారాలు వెళ్లే సమయంలో గృహస్తుల ఇళ్లకు సెక్యూరిటీ కలిగించడం జరుగుతుందన్నారు. పగలు, రాత్రి సమయాల్లో దొంగతనాలు జరగకుండా ఈ విధానం బాగా ఉపయోపడుతుందన్నారు. దీన్ని కోరుకునే వారు ముందుగా గూగుల్ యాప్‌లో దీనికి సంబంధించిన యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. వైఫై ద్వారా ఇవి పనిచేస్తాయన్నారు. ఇంతవరకు ఐదు వేల మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. 54 మంది విజ్ఞప్తులపై వారి ఇల్లకు నిఘా ఉంచడం జరిగిందన్నారు. అడిషనల్ ఎస్పీ రజనీకాంత్‌రెడ్డి, తూర్పు మండల డీఎస్పీ కె.రమేష్‌బాబు, సీఐ వరప్రసాద్, ఎస్సై జగన్‌మోహనరావు పాల్గొన్నారు.

## గోదావరిలో దూకి యువకుడి గల్లంతు

**మామిడికుదురు :** ఓ యువకుడు శనివారం గోదావరిలో దూకి గల్లంతయ్యాడు. నగరం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బి.దొడ్డవరం గ్రామానికి చెందిన ద్వారా సతీష్ (19) ఇటీవల ఓ యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వారిద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె అతడిపై వరకట్న వేధింపుల కేసు పెట్టింది. దీంతో సతీష్‌ను నగరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువతి తరపు బంధువులు సతీష్ వద్ద ఉన్న ఆమె దుస్తులు ఇప్పించాలని కోరడంతో అతడ్ని పోలీసులు బి.దొడ్డవరం తీసుకువచ్చారు. తీవ్ర మనస్తాపానికి గురైన సతీష్ పోలీసుల కళ్లుగప్పి అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయి సమీపంలోని గోదావరిలో దూకేశాడు. అతడి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## రైలు నుంచి పడి యువకుడి మృతి

- అధికారులు స్పందించకపోవడం వల్లేనని ప్రయాణికుల ఆందోళన
- కేసు నమోదుకు జీఆర్‌పీ హామీతో విరమణ

**తుని రూరల్ :** విశాఖపట్నం నుంచి కాకినాడ వెళ్లే పాసింజర్ రైలు నుంచి జారిపడి బోరా రాము (24) అనే యువకుడు మృతి చెందాడు. శుక్రవారం రాత్రి జరిగిన ఘటనపై రైల్వే అధికారులు సకాలంలో స్పందించకపోవడం వల్లే క్షతగాత్రుడు మృతి చెందాడని ప్రయాణికులు స్టేషన్ మాస్టర్ కార్యాలయం ఎదుట అర్ధరాత్రి దాటేవరకు ఆందోళన చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడలో ఉంటున్న స్నేహితుడిని చూసేందుకు విశాఖ జిల్లా భీమిని పట్నం మండలం పరదేశపాలెం గ్రామానికి చెందిన బోరా రాము శుక్రవారం కాకినాడ పాసింజర్ రైలు ఎక్కాడు. తుని రైల్వేస్టేషన్‌లో రైలు దిగి మళ్లీ ఎక్కుతుండగా కాలు జారి పడ్డాడు. రామును ఆస్పత్రికి తరలించేందుకు వీల్‌చైర్, స్ట్రెచర్ కావాలని ప్రయాణికులు స్టేషన్ మాస్టర్‌ను కోరారు. రైళ్ల రాకపోకలను గమనిస్తున్న ఆయన వారి విజ్ఞప్తికి స్పందించకపోవడంతో 20 నిమిషాల తర్వాత రాము మృతి చెందాడు. రాము మృతికి ప్రధాన కారణం స్టేషన్ మాస్టర్, ఇతర అధికారులు స్పందించకపోవడమేనని, మృతదేహంతో ఎస్ఎం కార్యాలయం ఎదుట తెల్లవారుజాము వరకు ఆందోళన చేశారు. ఉన్నతస్థాయి అధికారుల జోక్యంతో, కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ప్రయాణికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే జీఆర్‌పీ ఎస్సై రోహిణీపతి తెలిపారు. మృతదేహాన్ని పీఎం అనంతరం బంధువులకు అప్పగించినట్టు ఎస్సై తెలిపారు.




మృతి చెందిన బోరా రాము

### వివాహిత ఆత్మహత్య

**తుని (తుని రూరల్) :** స్థానిక రామకృష్ణ కాలనీలో నివాసం ఉంటున్న బి.వీరవెంకట సంతోషిణి (26) ఆత్మహత్య చేసుకున్నట్టు పట్టణ ఎస్సై జగన్‌మోహనరావు శనివారం తెలిపారు. శుక్రవారం జరిగిన సంఘటనపై సంతోషిణి తల్లి కులపాకల సత్యవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ప్రాథమిక విచారణలో వెలుగుచూసిన వివరాలను ఆయన తెలిపారు. సంతోషిణికి వాసుదేవ్‌తో ఆరేళ్ల కిందట వివాహమైంది. బావతో వివాహేతర సంబంధం పెట్టుకుందని తెలుసుకున్న వాసుదేవ్ కాపురాన్ని హైదరాబాద్‌కు మార్చాడు. వీరిద్దరికి జన్మించిన పాపను తీసుకుని ఆమె తన బావ కోట్ల రమణ వద్దకు వచ్చి రామకృష్ణ కాలనీలో సహజీవనం చేస్తున్నది. వారం రోజుల కిందట భర్త వాసుదేవ్ వచ్చి ఆమె వద్ద ఉంటున్న కుమార్తెను తీసుకుపోవడంతో మనస్తాపం చెంది సంతోషిణి ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిసిందన్నారు.

## కశ్యప పథకానికి వచ్చేనెల 15 వరకు గడువు

**కరప:** వృద్ధ బ్రాహ్మణులకు పింఛన్ ఇచ్చేందుకు అమలుచేస్తున్న కశ్యప పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి గడువు సెప్టెంబరు 15వ తేదీ వరకు పెంచినట్టు రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్యశర్మ తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా శనివారం కరపలో ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. బ్రాహ్మణ కుటుంబాల వినతి మేరకు ఈ నెలాఖరు వరకు గడువు పెంచామన్నారు. వివిధ కారణాలతో భర్తలకు దూరంగా ఉంటున్న ఒంటరి మహిళలకు నెలకు రూ. వెయ్యి ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు. వృద్ధాశ్రమంలో ఉంటూ ప్రభుత్వమిచ్చే పింఛన్ తీసుకునే వారికి నెలకు మరో రూ.2 వేలు ఇస్తామన్నారు. అర్హులైనవారు ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని వేమూరి కోరారు. డీసీలు కామేష్, రాణి శ్రీనివాసశర్మ, కాకినాడరూరల్ కో-ఆర్డినేటర్ డీహెచ్‌వీ సాంబశివరావు, శైలజ తదితరులు పాల్గొన్నారు.



బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనందసూర్యశర్మ

# ఏకదంతునికి ఎన్ని అందచందాలో..

ఊరూ రా, వాడవాడలా.. ఆ మాటకొస్తే వీధివీధినా విఘ్నాధిపతి పర్వం సందడే. నవరాత్రి వేడుకల కోలాహలమే. కోవెలల్లో, కోవెలల ప్రాంగణాల్లో, ప్రత్యేకంగా వేసిన పందిళ్లలో కొలువుదీరిన పార్వతీ తనయుడు భక్తజనం పూజలందుకుంటున్నారు. ఆదిపూజలందుకునే కుబ్జరూపుని సహస్ర నామాల కీర్తనలు సర్వత్రా మార్మోగుతున్నాయి. లయకారుడైన పరమశివుని ప్రియసుతుడిని వేయి పేర్లతో పరవశించి, కీర్తించడమే కాదు.. వేల విధాలుగా రూపొందించి, నిలువెల్లా కనులుగా దర్శించి పులకిస్తున్నారు భక్తులు. జిల్లా వ్యాప్తంగా ప్రతిష్ఠితుడైన గణనాథుని వైవిధ్యభరితమైన రూపాలలో కొన్ని..



అందరి దేవుడికి నిలువెల్లా సుమగంధం..(పూలతో అలంకృతుడైన అయినవిల్లి వినాయకుడు)



9 రకాల చాక్లెట్లతో రూపొందించిన గణపతి

## లొట్టలేయిస్తున్న లంబోదరుడు

గొల్లప్రోలు (పిఠాపురం) : గొల్లప్రోలులో ఈబీసీ కాలనీలోని గణేష్‌యూత్ ఆధ్వర్యంలో మండల పరిషత్ పాఠశాల సమీపంలోని పెద వీధిలో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమ పెద్దలను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు పిల్లల నోట్లో నీళ్లూరేలా చేస్తోంది. కారణం.. ఆ ఏకదంతుని విగ్రహాన్ని 9 రకాల చాక్లెట్‌లతో రూపొందించడమే. 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాలనీ యువకులు సుమారు 12 అడుగుల ఎత్తుగల గణపతి విగ్రహాన్ని చాక్లెట్లతో తయారు చేశారు. గత కొన్నేళ్లుగా ఇక్కడ వివిధ రకాలుగా వినాయకుడిని తయారు చేస్తూ ప్రతిష్ఠిస్తున్నారు. గతేడాది నవధాన్యాలతో విగ్రహాన్ని తయారు చేశారు.



తనువంతా పసుపు.. తిలకించే భక్తులకు మైమరపు.. (అంబాజీపేటలో ఏర్పాటు చేసిన పసుపు విఘ్నేశుడు)



ఆపాదమస్తకం.. అభ్యసనానికి ఆలంబనం.. (రాజమహేంద్రవరం నారాయణపురంలోని సత్య సాయి స్కూలులో పెన్నులు, పెన్సిళ్లు, షార్పెనర్ల వంటి సామగ్రితో రూపొందించిన గణనాథుడు)



ఊయలలో విఘ్నాధిపతి
పి.గన్నవరం మండలం చాకలిపాలెంలో ఊయలలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం



సోయగం చూడగా.. వేయి కనులు చాలునా..
(రాజమహేంద్రవరం దేవీచౌక్‌లో నెమలి ఈకలతో అలంకృతుడైన గణాధిపతి)



పిన్నమ్మ ఎదపై..అమ్మానాన్నలతో (కరప మండలం నడకుదురులో పంటకాలువపై కొలువుదీరిన పార్వతీతనయుడు)



కంట చూసినా కమ్మనే.. (కరప గాజులవారి వీధిలో మరమరాల గణపతి)



చేత పెడితే కాసు.. చేయెత్తి ఇస్తా ఆశీస్సు..(అమలాపురం గడియారస్తంభం సెంటర్లో గత 40 ఏళ్లుగా ఇలాంటి వెరైటీ గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారు. కుడి చేతిలో భక్తులు పెట్టే నాణేలను కమిటీ వారు సేకరించగానే, దీవిస్తున్నట్టు అదే చేయి పైకి లేవడం ఈ విగ్రహం ప్రత్యేకత)





# స్మార్ట్‌గా వంచిస్తున్న చంద్రబాబు

- మాటల గారడీ తప్ప చేతలు శూన్యం
- అభివృద్ధిపై చిత్తశుద్ధి కొరవడ్డ సీఎం
- వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు రోజా



ప్రచారం సందర్భంగా ప్రజలతో కరచాలనం చేస్తున్న రోజా

**కాకినాడ సిటీ :** ముఖ్యమంత్రి చంద్రబాబు కాకినాడ నగర ప్రజలను స్మార్ట్ సిటీ పేరుతో స్మార్ట్‌గా మోసం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్యే ఆర్‌కే రోజా విమర్శించారు. ఆమె శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు స్థానిక 10, 11, 12, 13 డివిజన్లలో పార్టీ అభ్యర్థులు దాసరి సూర్య నారాయణమ్మ, మెర్ల వరలక్ష్మి, బోదిరెడ్ల పుష్ప, మహ్మద్ జమాల్ అస్గర్‌లను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఆయా డివిజన్లలోని పలు ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మాటల గారడీయే తప్ప చేతల్లో చేసింది ఏమీ లేదన్నారు. అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు. కోర్టు మొట్టికాయలు మొడితే తప్ప ఎన్నికలు నిర్వహించలేని స్థితిలో తెలుగుదేశం ప్రభుత్వం ఉందన్నారు. ఎన్నో వాగ్దానాలు చేసిన ముఖ్యమంత్రి గజినీలా వాటిని మర్చిపోతారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఒక ఫోన్ కొడితే మందు డోర్ డెలివరీ చేసేలా బెల్ట్‌షాపులు పెట్టించారని ధ్వజమెత్తారు.

## టీడీపీకి తాట తీసే స్థాయిలో గుణపాఠం చెప్పండి..



32వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న రోజా. చిత్రంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

నగరానికి ఏమి చేశారని తెలుగు దేశం పార్టీకి ఓటు వేయాలని రోజా ప్రశ్నించారు. స్మార్ట్‌గా మోసం చేస్తున్న ఆ పార్టీకి దిమ్మ తిరిగి బొమ్మ కనిపించేలా ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కాకినాడ ఓటర్లు కాకినాడ కాజాలా తియ్యగా ఉంటారనుకుంటున్న ఆ పార్టీకి మోసం చేస్తే తాట తీస్తారనే విధంగా గుణపాఠం నేర్పాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి, రాజన్న దొర, కంబాల జోగులు, జోగి రమేష్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధానకార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు, గోపాలపురం నియోజకవర్గ కన్వీనర్ తలారి వెంకటరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి నిర్మలాకుమారి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బూషి వినీత, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి ఆరుమంచి రమేష్, జిల్లా పరిషత్ ప్రతిపక్ష నాయకులు సాకా ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెలవెలబోయిన బాబు రోడ్ షోలు

- కూడళ్లలో సభలూ కళ తప్పాయి
- సీఎం ఊక దంపుడు ఉపన్యాసాలు
- పాత హామీలు మరిచి కొత్త హామీలు
- పట్టించుకోని కాకినాడ ప్రజలు

**సాక్షి, కాకినాడ :**

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో శనివారం నగరంలో సీఎం చంద్రబాబు నిర్వహించిన రోడ్‌షోలు జనాలు లేక పేలవంగా సాగాయి. నిర్ణీత షెడ్యూల్ కన్నా గంట ఆలస్యంగా సాయంత్రం 4.20 గంటలకు సీఎం చంద్రబాబు రోడ్‌షో ప్రారంభమైనా ఆయన ప్రసంగించిన ఐదు కూడళ్లలో జనాలు వందల్లోనే ఉన్నారు. అందులోనూ చంద్రబాబు ప్రసంగిస్తున్న సమయంలో మహిళలు ఆయన్ను పట్టించుకోకుండా వ్యతిరేక దిశలో కూర్చున్నారు. ఐదు కూడళ్లలోనూ ఊకదుదంపుడు ఉపన్యాసాలతో ప్రజలు, ఆ పార్టీ నేతల సహనానికి సీఎం చంద్రబాబు పరీక్ష పెట్టారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుంచి సీఎం రోడ్‌షో ప్రారంభమైంది. మొదటగా నాగమల్లితోట జంక్షన్ వద్ద ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మూడున్నరేళ్లుగా వివిధ సందర్భాల్లో తాను ఇచ్చిన హామీలను మరచిన చంద్రబాబు మళ్లీ కొత్తగా కాకినాడ నగరాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామని, ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టిస్తామని, ప్రతి ఇంటికీ నీటి కుళాయి కనెక్షన్ ఇస్తామని హామీలు గుప్పించినా ప్రజల నుంచి స్పందన కరువైంది. చివరకు సీఎం చంద్రబాబే అడిగినా పార్టీ కార్యకర్తల నుంచి తప్పా సాధారణ ప్రజలు, మహిళలను మౌనంగా ఉండిపోయారు. నిరుద్యోగాన్ని, పేదరికాన్ని నిర్మూలిస్తానని, మహిళలను ఆర్థికంగా ఎదిగేలా చేస్తానంటూ సీఎం హామీలు గుప్పించారు.

### ఏ సభకైనా వందల్లోనే ప్రజలు..

నాగమల్లితోట కూడలి, డీ మార్ట్ సెంటర్, డెయిరీ ఫారమ్ కూడలి, బాలాజీ చెరువు, భానుగుడి జంక్షన్‌ల మీదుగా 36 డివిజన్ల అభ్యర్థుల తరపున చంద్రబాబు ప్రచారం చేశారు. అయితే ఆయా జంక్షన్ల వద్ద కనీసం వెయ్యి మంది కూడా లేకపోవడంతో చంద్రబాబు ఒకింత అసహనంగా కనిపించారు. 47, 49, 50 డివిజన్లకు సంబంధించి నాగమల్లితోట జంక్షన్ వద్ద నిర్వహించిన సభలో దాదాపు 800 మంది మాత్రమే ఉన్నారు. ప్రారంభ సభలోనే మహిళలు చంద్రబాబు ప్రసంగాన్ని వినకుండా ఆయనకు వ్యతిరేక దిశలో కూర్చోవడం కనిపించింది. 1, 2, 3, 4 డివిజన్లకు డీ మార్ట్ వద్ద నిర్వహించిన సభలో దాదాపు 600 మంది మాత్రమే ఉన్నారు. 7వ డివిజన్ నుంచి 13 డివిజన్ వరకు డెయిరీ ఫారమ్ సెంటర్‌లో నిర్వహించిన సభకు పట్టుమని ఏడు వందల మంది కూడా హాజరు కాలేదు. 27, 28, 29, 30, 31, 34, 35, 36, 37 డివిజన్లకు సంబంధించి బాలాజీ చెరువు సెంటర్‌లో ఏర్పాటు చే సిన సభలో కూడా వందల్లోనే ప్రజలు కనిపించారు. 5, 6, 32, 33, 38, 39, 40, 41, 43, 44, 45, 46 డివిజన్ల అభ్యర్థుల తరపున భానుగుడి సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో దాదాపు 900 మంది కనిపించారు. ఐదు జంక్షన్ల సభల్లోనూ వచ్చిన ప్రజల్లో సగం మంది టీడీపీ నేతలు, కార్యకర్తలే ఉన్నారు. ఎక్కడా కూడా యువత కనిపించలేదు.



పేలవంగా సాగుతున్న సీఎం చంద్రబాబు రోడ్ షో



డెయిరీ ఫారం సెంటర్లో 7 డివిజన్లకు సంబంధించి జరిగిన సీఎం సభకు అంతంత మాత్రంగా హాజరైన జనం

### ట్రాఫిక్ జామ్‌తో తీవ్ర ఇబ్బందులు..

డెయిరీఫారమ్ సెంటర్‌లో సభ అనంతరం బాలాజీ చెరువు వైపు వస్తున్న సమయంలో సీఎం చంద్రబాబు కల్పనా సెంటర్ ఫ్లైవోవర్‌పై ప్రచార వాహనం దిగి తన బస్సులోకి వెళ్లారు. ఫ్లైవోవర్‌పైన సీఎం కాన్వాయ్ 20 నిమిషాలు ఆగడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పాటు పోలీసులు సీఎం కాన్వాయ్ ప్రయాణిస్తున్న మార్గంలో ఎక్కడిక్కక్కడ ట్రాఫిక్‌ను గంటల కొద్దీ మళ్లించారు. ఫలితంగా వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఒన్‌వేలు అయిన మెయిన్ రోడ్డు, సినిమా రోడ్లలో రాత్రి ఏడు గంటల నుంచి 8.30 గంటల వరకు ట్రాఫిక్ చిక్కుముడిలా తయారైంది. 'గంట తర్వాత సీఎం వచ్చేటప్పుడు ఇప్పటి నుంచే ఆ రోడ్డులో వాహనాలను అనుమతించకపోవడం ఏమి'టని పలువురు వాహనదారులు బందోబస్తులో ఉన్న పోలీసులను ప్రశ్నించారు.

### జనం పెదవి విరుపు

మూడేళ్లుగా పలు సందర్భంగాల్లో విశాఖ–కాకినాడ పెట్రో కారిడార్, లాజిస్టిక్(ప్యాకింగ్) ఇన్‌స్టిట్యూషన్ ఏర్పాటు, బకింగ్‌హామ్ కెనాల్ పునరుద్ధరణ చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అయితే ఇప్పటి వరకూ అవి ఎంత వరకు వచ్చాయో చెప్పని సీఎం చంద్రబాబు.. అవి ఏర్పాటు చేసి కాకినాడను బ్రహ్మాండంగా తయారు చేస్తామంటూ హామీ ఇవ్వడంతో ప్రజలు పెదవి విరిచారు.



నాగమల్లితోట జంక్షన్‌లో సీఎం ప్రసంగిస్తుండగా ప్రజల మధ్య నిలబడి ఉన్న ఎమ్మెల్యే నెహ్రూ (సర్కిల్‌లో)

## వాహనంపై లేదు జాగా.. నడిరోడ్డుపై జనంలో ఒకడిగా..

- ఇదీ చంద్రబాబు రోడ్‌షోలో ఎమ్మెల్యే జ్యోతుల పరిస్థితి
- బాబు 'వాడకానికి' మరో నిదర్శనమంటూ పలువురి వ్యాఖ్య

**సాక్షి, కాకినాడ :**

తన రాజకీయ అవసరాల కోసం నాయకులు, సినీ హీరోలు, బంధువులను కూరలో కరివేపాకులా వాడి పడేస్తారని సీఎం చంద్రబాబు నాయుడిపై ప్రతిపక్ష నాయకులు, ప్రజల మధ్య గతంలో పలు సందర్భాల్లో చర్చ జరిగింది. తన బుద్ధిని సీఎం చంద్రబాబు శనివారం కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో మరోమారు నిరూపించుకున్నారు. ప్రజలు, ఆ పార్టీ నేతలు ఆయన శైలిని ప్రత్యక్షంగా చూసి నిర్థారించుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా, జగ్గంపేట ఎమ్మెల్యేగా ఉన్న జ్యోతుల నెహ్రూ గత ఏడాది టీడీపీలోకి ఫిరాయించారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం చంద్రబాబు శనివారం రోడ్‌షోలు నిర్వహిహించారు. అందులో జ్యోతుల నెహ్రూ సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య నిలబడి ప్రసంగాన్ని వినాల్సిన పరిస్థితి నెలకొంది. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లోని హెలీప్యాడ్ నుంచి మొదట సభగా నిర్వహించిన నాగమల్లితోట జంక్షన్‌లో సీఎం చంద్రబాబు తన బస్సు దిగి ప్రచార వాహనం ఎక్కారు. ఆయనతో పాటు స్థానిక ఎంపీ తోట నరసింహం, ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు, మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, సినీ నటుడు వేణుమాధవ్, టీడీపీ ద్వితీయ శ్రేణి నేతలు పలువురు ప్రచార వాహనం ఎక్కారు. అయితే వారిలో జ్యోతుల నెహ్రూకు మాత్రం స్థానం లభించలేదు. ప్రచార వాహనంపై ఖాళీ ఉన్నా కూడా నెహ్రూను అనుమతించలేదు. దీంతో ఆయన ప్రజల మధ్యలో నిలబడ్డారు. ఇది చూసిన ప్రజలు, టీడీపీ నేతలు, మీడియా ప్రతినిధులు 'ఇదీ చంద్రబాబు వాడకమంటే' అంటూ చర్చించుకున్నారు. ద్వితీయ శ్రేణి నేతలు, ప్రస్తుతం సినిమాల్లో అవకాశాలు దక్కని వేణుమాధవ్‌కు ఉన్న విలువ కూడా జ్యోతులకు లేకపోయిందే అంటూ జ్యోతుల నెహ్రూపై జాలి చూపారు.




■ కాకినాడ రామేశ్వరం రోడ్డుకు దగ్గరలో వెస్ట్ ఫేసింగ్ 127 చ.గ. స్థలం అతి తక్కువ ధరకే అమ్మబడును. 7013927523. [ONLINE-2485]




■ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం దగ్గరలో కె.యన్.రోడ్ పక్కన 2600 చ॥గ స్థలం అమ్మకమునకు కలదు సంప్ర॥ 99085 27427, 79895 46672. [P- 856154]

■ **పొలములు, తోటలు, ఇండ్ల స్థలములు** కొనుటకు, అమ్ముటకు మరియు ఇండిపెండెంట్ ఇళ్లు, అపార్ట్‌మెంట్స్‌కు సం॥ సెల్: 99592 13157. [R-262]

## PLOT FOR SALE

■ **RJY - ఆటోనగర్ ఎదురుగా** బీజాపురి ఆనుకొని హైవేకు అతి దగ్గరగా ఇళ్ళు ఉన్న శ్రీనివాసనగర్ W/F 150చ॥గ॥. లోను వచ్చు క్లియర్ సేల్‌డీడ్ చ॥గ॥ రూ.8,000 సంప్ర. 98483 25686. [R-298]

■ **కాకినాడ అచ్చంపేట జంక్షన్‌కు** దగ్గరలో రేపాక గార్డెన్స్ నందు 155 గ॥లు E/F స్థలం అమ్మకం. సెల్: 98484 86004, 90304 04511. [R-42]

■ **RJY** పరిధిలో "దివాన్ చెరువు" **BVC** కాలేజి ఎదుట, రాజానగరంలో గల మా DTCP ప్లాట్లు 40 మరియు 33 అ॥ల తారు రోడ్డు. 100% లోన్ సౌకర్యం, Spot రిజిస్ట్రేషన్‌కు కలవు. సెల్: 98668 61196. [R-10428]

■ కాకినాడ **DTCP** అప్రూవడ్ ఫ్లాట్స్ రామేశ్వరం E/F, 162 SY తొల్లంగి, W/F 168 SY. ADB Road E/F 200 SY. అమ్మకం సంప్ర: 9440578378 [C-617240]

■ కాకినాడ : DTCP అప్రూవల్ 201 గజాలు (33x55 )40 Feet road గంగానపల్లెSKS లేఅవుట్ back side. (నో బ్రోకర్స్) సంప్ర: 9553321860 [C-617245]

■ రామేశ్వరం నుండి మాధవపట్నం మీదుగా కాకినాడకు వెళ్లుదారి రమేశ్వరంలో మెయిన్ రోడ్డును అనుకొని 3 బిట్లు P.NO:4,5 మొత్తం 471 చ॥గ॥ స్థలం అమ్మకం. నో బ్రోకర్స్ ప్లై॥ సంప్ర: 8247063661 [C-617249]

■ **విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 99897 89749 [B-418]

## FLAT FOR SALE

■ **రాజమండ్రి** – A.V.A. రోడ్ హైవే దగ్గరలో 2BHK, 3BHK, E&W/F ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 81432 22277 & 92933 39999 [R-147]

■ **EF 3 BR flats 1st n 4th** floors great quality 1600 sft 58 sqyds in Credence Pinnacle, All Bank Colony, JK Gardens, Rjy. Cell: 91333 44570. [R-10467]

■ **2BHK S/F 1100 Sft Car Parking,** G/Floor (No Brokers) Ramakrishna Nagar, Hukumpeta, Rajahmundry. Cont : 99859 37662 [V- 596759]

■ **రాజమండ్రి, వీరభద్రపురం,** ఇన్‌కంటాక్స్ ఆఫీస్ వెనుక వీధిలో 'సత్యవాణి రెసిడెన్సీ' నందు రెడీ టు ఆక్యుపెన్సీగా గల E/W 1500 Sft. తో 3BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. బ్యాంక్ లోన్ ఫెసిలిటీ కలదు. (హిందువులకు మాత్రమే) సెల్: 99894 99028. [R-2936]

## HOUSE FOR SALE

■ **కాకినాడ, సర్పవరం జంక్షన్** వద్ద, ఐస్వర్యాంబిక గుడి వెనుక 3వ వీధిలో నార్త్ ఫేసింగ్ 150 చ॥గ॥ స్థలంలో బిల్డింగ్ అమ్మకం. సెల్ : 99497 55846. [R-13474]

■ **రాజమండ్రిలో మీ స్థలంలో** / స్థలం చూపించి 100% వాస్తు, ఖచ్చితమైన నాణ్యతా ప్రమాణాలతో, అందంగా భవనం నిర్మించి ఇవ్వబడును. సంప్ర॥ 94920 01119. [R-38]

## LAND FOR SALE

■ **రాజమండ్రి – భూపాలపట్నంలో** తారు రోడ్డుకు దగ్గరగా 3 ఎకరముల జీడిమామిడి తోట అమ్మబడును. సంప్ర॥ 96182 17658 & 94905 65818. [R-238]

## TO-LET

■ **కాకినాడ : జగన్నాథపురం** సిక్కాల వారి వీధి మంచి లోకేషన్ ఇండిపెండెంట్ బిల్డింగ్ 3BHK విశాలమైన W/F గ్రౌండ్‌ఫ్లోర్ ఉద్యోగస్తులకు అద్దెకు గలదు.సంప్ర: 80747 33618, 9440524182 [C-860760]

■ **డాక్టర్లుకు కన్సల్టేషన్** రూములు అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. - వివరములకు సంప్రదించండి. శివం న్యూరో సర్జరీ సెంటర్, కంబాల చెరువు గట్టు, షాడే స్కూలు ప్రక్కన, రాజమండ్రి. 0883-2468038. [R-860110]

## COMMERCIAL

■ కాకినాడ : NH-216 ఓల్డ్ గైగోలు పాడు రామాలయం వెనుక 2400 sft గల G+2 బిల్డింగ్ two car parking గెస్ట్‌హౌస్ ఆఫీసర్స్ రెసిడెన్సీ/ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును.సంప్ర: 9100121 227/ 9676237963 [C-617244]






## BUSINESS OFFER



■ **శ్రీశైల ఆయుర్వేద ఫార్మసీ** వారిచే ఆయుర్వేద వైద్యం మరియు క్లీనిక్‌లు పెట్టుకొనుటకు ఆసక్తి గల వారు అన్ని మండలాల నుండి సంప్రదించగలరు. Ph: 78935 85777, 79952 28616. [R-840240]

■ **రూ.75000/- లకే పేపర్ ప్లేట్స్ మిషన్లు కలవు.** రా మెటిరియల్ సప్లై చేస్తాం. గవర్నమెంట్ రిజిష్టర్డ్ కంపెనీ. సంప్ర॥ 97014 10924. [R-212]

■ **అక్షయ్ అతి తక్కువ (6వేలు)** పెట్టుబడితో ఎక్స్‌పోర్టు క్యాండిల్స్ తయారు చేసి ఎక్కువ ఆదాయం పొందవచ్చు. షెల్టన్ ఎదురుగా రాజమండ్రి. సెల్ : 8500111283. [R-840300]

■ **తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు** చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■ **Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు** సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ **చాక్‌పీస్‌లు తయారుచేయు పరిశ్రమ** నెలకొల్పడం ద్వారా నెలకు అధిక ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. అచ్చులు, ముడిసరుకులు మా వద్ద లభించును. ✆ 7799224518, 9071507522. [B-884224]

## GOLD FINANCE

■ **బ్యాంకులు, ఇతర ప్రైవేటు** సంస్థలలో తాకట్టు పెట్టిన బంగారాన్ని మా డబ్బులతో విడిపించి ఈ రోజు మార్కెట్ రేటును బట్టి కొనబడును. క్యారెట్‌నుబట్టి రేటు. Cont: 87121 66616 [R-860201]

## MACHINERY WANTED

■ **మీ వద్ద వున్న హైడ్రాలిక్ మిషన్లు, (జంక్షన్ బాక్స్‌లు** & మూతలు తయారు చేయు డై మిషన్లు) మరియు నీలిమందు డబ్బాలు తయారుచేయు Blow Modeling మిషన్లు కావలెను / కొనబడును. ✆ 78934 96762. [B-599243]

## FOOD & RESTAURENT

■ **ఫోన్‌కొట్టు.. పార్శిల్ పట్టు..** నిన్న హైదరాబాద్ ధమ్ బిర్యాని, నేడు గుంటూరు నేతి చికెన్ & మటన్, వెజ్ బిర్యాని, బిర్యానితో పాటు గ్రేవి, కలియం, గోంగూర, స్వచ్ఛమైన పెరుగు చెట్ని, మా స్పెషల్. 77803 20857, 79816 61687. [R-10459]

## ASTROLOGY


■ **పుట్టిన తేదీని బట్టి రాజకీయ,** విదేశీ, విద్య, ఉద్యోగ, వివాహ, వ్యాపారం మరియు మీ పేరులో గల దోషాలకు పరిష్కారం చెప్పబడును. నాగలక్ష్మీ జ్యోతిష్యాలయం. సెల్: 90101 68196. [R-840239]

## HEALTH CARE



■ **H.I.V.** వ్యాధిగ్రస్తులకు CD4 కౌంట్ పెరుగుదలకు, ఆయుర్వేద చికిత్స మరియు అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు చూడబడును. అపాయింట్‌మెంట్ కొరకు రామకృష్ణ, రావులపాలెం. సెల్ :98662 54584 [R-840118]

## MARRIAGE BUREAU



■ **షిర్డిసాయి మ్యారేజ్‌లైన్స్** ఎం.కె. విజయశ్రీ మా వద్ద 1వ, 2వ అన్ని కుల, మతాల వారికి పెండ్లి సంబంధములు చూడబడును. పరిచయం మాది, పరిశీలన మీది. 98488 55776, 90109 08021 [R-840483]







■ **ONE SITTING/YEAR** WISE 10th, Inter, డిగ్రీ/PG, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc., MBA, Diploma, B.Tech SV. Rjy. 78424 24824, Kkd 96662 42513. [R-24]

■ **ఛాలెంజ్! ప్రజ్ఞ లో చేరిన** తర్వాత ఇంగ్లీష్ మాట్లాడలేకపోతే మనీ వాపస్. ఆంధ్రాలో ఎక్కడాలేని విధంగా English Fluency ఆడియో & వీడియో ల్యాబ్ గణేష్‌చౌక్, Rjy - 95500 66894. 28-08-2017న న్యూ బ్యాచ్ ప్రారంభం. [R-236]

■ **D.Ed SEATS** కలవు LAST CHANCE D.Ed పాతబ్యాచ్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు.అతి తక్కువ (కౌన్సిలింగ్ ఫీజ్) వివరాలకు M.V.R D.Ed కాలేజ్-అత్తిలి Contact : 94410 92044, 99086 60445. [P-856061]

■ **A.U.** ద్వారా **B.A.,/B.Com.,/B.Sc.,(All)** వన్ సిట్టింగ్ **(Disc.)**. ఏ విద్యార్హత లేకుండా B.A/ B.Com / B.Sc ఎంట్రన్స్. 100% పాస్ గ్యారంటీ కోచింగ్ అండ్ గైడెన్స్. M.A./M.Com/M.Sc **(All)** & **MBA** డైరెక్ట్ 10th & ఇంటర్ వన్‌సిట్టింగ్. గత 27సం॥లుగా 100% ఫలితాలు. మోడ్రన్, తాడేపల్లి గూడెం. : 98482 28758, 83097 36046. [P-26]

## COMPUTER EDUCATION

■ **ఫొటోషాప్ నేర్పబడును:-** 60రోజుల్లో b/w to కలర్ ఫ్లెక్స్ & ఆల్బమ్ డిజైనింగ్ వర్క్ మొత్తం మీ ఇంటి వద్ద గాని, మా వద్ద గాని నేర్పబడును. సెల్: 81253 36368 [R-860101]




■ **Chennai** లో గల ఇంటికి, వంటపని/ ఇంటిపని చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం, వసతి మరియు మంచి జీతం కల్పించబడును. Cont : 094455 87766 [R-860109]

■ **Reo Milk needs** Sales men at R.J.Y. with Two Wheeler for Part time work. salary incentive & petrol. 91333 44570. [R-10466]

■ **వెంటనే కావలెను. సూపర్‌వైజర్స్,** హెల్పర్స్, క్యాషియర్స్. 100% జాబ్ గ్యారెంటీ. Qly: 10th, ITI to డిగ్రీ. జీతం: 10వేలు ఆపైన. Cell: 73873 63769. [R-860030]

■ **నెం.1 రియల్ ఎస్టేట్ కంపెనీ** రాజమండ్రిలో పని చేయుటకు టెలీకాలర్స్ (స్త్రీ) & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ/పు) కావలెను. వాక్చాతుర్యం కలవారికి ప్రాధాన్యత. జీతం+కమీషన్. సం॥ 9581324671. [R-261]

■ **ప్రముఖ టెలిషాపింగ్** కంపెనీలో పనిచేయుటకు ఫీల్డ్ బాయ్స్ కావలెను. Qul: ఇంటర్ P/F. Age : 35 సం॥లోపు. Cont: రాజమండ్రి. 9am to 6pm. 93961 44433. [R-860202]

■ **ఏ బాదరాబందీలేని ఆడ** ఆయాలు, ఆడ వంట మనుషులు కావలెను. Cont: దుర్గాప్రసాద్ స్కూల్, జగన్నాథపురం, కాకినాడ-2, సెల్: 98481 99353, 93464 13672. [R-90]

■ **తిరుపతిలో పామాయిల్, ఆలివ్‌ఆయిల్,** వేపనూనె దేపం నూనె మొ. కం. కి అనుభవంగల సేల్స్ఎగ్జిక్యూటివ్స్,సేల్స్‌మెన్స్తూర్పుగోదావరిజిల్లా అంతట కావలెను.సంప్ర:మార్కెటింగ్ మేనేజర్: 9866153464. [T-863279]

■ **Wanted Teachers,** to teach L.K.G-V(E.M) all Subjects contact S.K.V.S.M. Model School, Cheediga, K.K.D. Ph : 9573101861 [R-840458]

■ **రాజమండ్రిలో ప్రముఖ** ఆఫీసునందు ఉద్యోగం చేయుటకు యువతులు (F) కావలెను. ఆకర్షణీయమైన జీతం. (10 A.M. to 6.00 P.M) సంప్ర॥ 94408 51377 & 81436 24444 [R-228]

■ **చిన్నపిల్లల ఆసుపత్రి నందు** NICU లో పనిచేయుటకు ANM/GNM చేసిన అనుభవం ఉన్న నర్సులు కావలెను. సిద్ధార్థ చిల్డ్రన్స్ క్లినిక్, కాకినాడ. ఫోన్ : 2364858, 94406 94269. [R-37]

■ **10th, ఇంటర్ (P/F) కలిగిన APEX కం.లో** జాబ్ చేయుటకు 28 సం॥లలోపు యువకులు కావలెను. వేతనం కేటగిరిని బట్టి నిర్ణయించెదరు. రూమ్ ఫ్రీ. ఫీజ్‌లేదు. ✆ 91824 27345 [B-1295]

■ **రామకృష్ణ ఓల్డేజ్ హోం, విజయవాడలో** వృద్ధులు, మంచాన వున్నవారికి సేవ చేయుటకు సేవాభావం గల ఆడ/మగ వారు కావలెను. మంచి జీతం + భోజనం. ✆ 95420 47788, 96032 03355 [B-560]

■ **హైద్రాబాద్, నెల్లూరు, వృద్ధుల ఆశ్రమంలో** పని చేయుటకు, ఆయాలు, నర్సులు, వంటవారు, భార్యాభర్తలు కావలెను. మంచి జీతం, భోజన వసతి సౌకర్యం. సెల్ : 92481 45666. [N-7013]

■ **హైదరాబాద్‌లో ముసలి వారికి మంచన** ఉన్న వారికి 24గం॥లు సేవలు చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. భోజనం + వసతి + జీతం సంప్రదించండి : 91216 39596, 90630 10428. [P- 601798]

■ **రాజమండ్రిలో పనిచేయుటకు** బ్రాంచి మేనేజర్లు (రిటైర్డ్ డిఫెన్స్) & సెక్యూరిటీ గార్డ్స్, కాకినాడలో సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ✆ 99491 65747, 78382 93578 [B-599195]

■ **ట్యాక్స్ పనులను** (Business Accounts, GST, TDS, ESI, PF) రాజమండ్రిలో జరుగు 4 ఆదివారాల క్లాసులలో నేర్చుకోండి. ఫోన్ : 92929 59527 [V- 1023]

■ **గాలిమరల కంపెనీ నందు పని చేయుటకు** ITI, డిప్లొమా అభ్యర్థులు కావలెను. జీతం: 11,000/- to 13,000/- + P.F, ESI + అకామిడేషన్. డైరెక్ట్ జాయినింగ్ సెల్: 9014381114. [A-2585]

■ **ఒక ప్రఖ్యాత ల్యాప్‌టాప్ కంపెనీకి** ప్రమోటర్స్ & హార్డ్‌వేర్ సర్వీస్ ఇంజనీర్స్,ఆఫీస్ బాయ్స్ కావలెను. రాజమండ్రి లోకల్ వారికి ప్రాధాన్యత CITY కంప్యూటర్స్ రాజమండ్రి.మెయిన్ రోడ్డు.సంప్ర: 9949164777 [C-860759]

■ **పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరు** లో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ **రామకృష్ణ ఓల్డేజ్ హోం హైదరాబాద్‌కు సూపర్** వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC/BCలు కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు. వయస్సు 30-50 సం॥ చదువు 10th- డిగ్రీ. నాగోల్. Ph: 9505124000, 9505125000 [H-693952]

■ **విజయవాడలోని ప్రముఖడిజిటల్ కలర్ ల్యాబ్‌**కు రాజమండ్రి టౌన్, రాజానగరంలలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధా న్యత. ✆ 91333 06655, 80961 85999 [B-610]

■ **Wanted Marketing Executive** to work in reputed Industrial Spares shop. No experience needed. should be willing to travel East & West Godavari Dists. Contact with photo. Sree Rama mill stores, opp : Hotel Challa Residency, T. Nagar, RJY [R-860108]

■ **హెల్పర్లు మరియు వాటర్ వాష్** అభ్యర్థులు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. జీతం: రూ.9,000/-, Cont: ఉమామహేశ్వరరావు, శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, అపోలో హాస్పిటల్ తరువాత, మెయిన్‌రోడ్, కాకినాడ. [R-89]

■ **కాకినాడలో ప్రముఖ రియల్** ఎస్టేట్ సంస్థ నందు DTCP ఎప్రూవ్డ్ ప్లాట్లు (బ్యాంక్ లోన్ మరియు ఇన్‌స్టాల్‌మెంట్ సదుపాయంతో) మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్, మరియు టెలీకాలర్స్ కావలెను. విద్యార్హత ఇంటర్/డిగ్రీ ఉన్నవారు సంప్రదించగలరు. Contact: 99514 77666. [R-213]

## గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# రేషన్ తరుగు సమస్యకు చెక్



రాజమహేంద్రవరంలోని ఎంఎల్ఎస్ పాయింట్‌లో ఈపాస్ విధానంలో ఎలక్ట్రానిక్ కాటాపై రేషన్ బియ్యం తూస్తున్న దృశ్యం



రాజమహేంద్రవరంలో నిర్మాణంలో ఉన్న ఎలక్ట్రానిక్ వేబ్రిడ్జి

- 3.50 క్వింటాళ్ల ఎలక్ట్రానిక్ కాటాల ఏర్పాటు
- డీలర్ సమక్షంలో బియ్యానికి తూకం

**రాజమహేంద్రవరం రూరల్ :**

మండల స్థాయి సరుకు నిల్వకేంద్రాలు (ఎంఎల్ఎస్ పాయింట్లు) నుంచి రేషన్ డిపోలకు బియ్యం చేరేసరికి తరుగు సమస్య ఏర్పడుతోంది. ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ఇచ్చే సరుకుకు రేషన్ డిపోకు చేరేసరికి వ్యత్యాసం వస్తోందని డీలర్లు ఆందోళన చెందుతున్నారు. తరుగు రూపేణా వారు ఇప్పటి వరకూ తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చేది. ఈ తరుగు సమస్య శాశ్వత పరిష్కారానికి జాయింట్ కలెక్టర్ మల్లికార్జున నేతృత్వంలోని జిల్లా పౌరసరఫరాల అధికారులు చర్యలు చేపట్టారు. రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్లలో తరుగు సమస్యకు కళ్లెం వేయడానికి ఇప్పటికే 3.50 క్వింటాళ్ల ఎలక్ట్రానిక్ కాటాలను ఏర్పాటు చేశారు. గత నెలలో జగ్గంపేట, వేళంగి, ముమ్మిడివరం, ద్రాక్షారామ, బిక్కవోలు, కోరుకొండ ఎంఎల్ఎస్ పాయింట్లలో ఈ కాటాలకు ఈపాస్ అనుసంధానం చేశారు. దీనివలన రేషన్ డీలర్లకు తరుగు లేకుండా బియ్యం సరఫరా అయ్యాయి. ఈ నెల నుంచి మిగిలిన పది ఎంఎల్ఎస్ పాయింట్లలోని కాటాలకు ఈపాస్ యంత్రాలను సైతం అనుసంధానం చేశారు. రేషన్ డీలర్ ఎంఎల్ఎస్ పాయింట్‌కు వచ్చి ఈపాస్‌పై వేలిముద్ర వేసిన తరువాతే బియ్యాన్ని ఎలక్ట్రానిక్ కాటాపై తూస్తారు. ఆ తరువాత సంబంధిత రేషన్ డిపోకి పంపుతారు. ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రేషన్ డిపోకు సరుకు తరుగు లేకుండా తీసుకు వెళ్లాల్సిన బాధ్యత డీలర్‌దేనని అధికారులు చెబుతున్నారు.

### ఈపాస్ యంత్రాలతో తరుగు సమస్య ఉండదు

జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్లలో ఎలక్ట్రానిక్ కాటాల ఏర్పాటుకు ఈపాస్ అనుసంధానం చేశాం. పాయింట్ల వద్దకు వచ్చి దగ్గరుండి సరుకును తూయించుకుని తీసుకు వెళ్ళాల్సిన బాధ్యత రేషన్ డీలర్లదే. ఆ తరువాత సరుకులో తరుగు వచ్చిందంటే డీలర్లపై చర్యలు తప్పవు. ఈపాస్ విధానం అమల్లోకి వచ్చాక ఎక్కడా సరుకులో తరుగు రావడం లేదు. గత నెలలో ఆరు ఎంఎల్ఎస్ పాయింట్లలో ఈ విధానాన్ని మొదలుపెట్టగా, ఈనెలలో మిగిలిన పది పాయింట్లలో ఈపాస్ విధానాన్ని ప్రవేశపెట్టాం. ఏజెన్సీలో కూడా గిరిజన కార్పొరేషన్ అధికారులతో చర్చించి వచ్చే నెలలో ఈపాస్ విధానాన్ని ప్రవేశపెడతాం.

– ఎ.కృష్ణారావు, జిల్లామేనేజరు, జిల్లా పౌరసరఫరాల సంస్థ

### ఎలక్ట్రానిక్ వేబ్రిడ్జిల ఏర్పాటు

అలాగే 3.50 క్వింటాళ్ల కన్నా ఎక్కువ సరుకును తూయడానికి, మరలా ఎంఎల్ఎస్ పాయింట్‌కు వచ్చే బియ్యాన్ని తూచేందుకు ఎలక్ట్రానిక్ వేబ్రిడ్జిల ఏర్పాటుకు జాయింట్ కలెక్టర్ మల్లికార్జున నేతృత్వంలో చర్యలు చేపడుతున్నారు. తొలివిడతగా సొంత గోదాములు ఉన్న రాజమహేంద్రవరం, గొల్లప్రోలు ఎంఎల్ఎస్ పాయింట్లలో ఈ ఎలక్ట్రానిక్ వేబ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం వాటి నిర్మాణం పునాదుల దశలో ఉన్నాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్న కాకినాడ, పిఠాపురం, రావులపాలెం, ముమ్మిడివరం, అమలాపురం, పి.గన్నవరం, ద్రాక్షారామ ఎంఎల్ఎస్ పాయింట్లలో రెండో విడతలో వాటిని ఏర్పాటు చేస్తారు. దివిలి, వేళంగి, జగ్గంపేట, తుని, మండపేట, బిక్కవోలు పాయింట్లు ప్రైవేటు గోదాముల్లో ఉన్నాయి. ఇక్కడ మూడో విడతగా ఎలక్ట్రానిక్ వేబ్రిడ్జిలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఎలక్ట్రానిక్ కాటాలు ఏర్పాటు చేసినప్పటి నుంచి రేషన్ సరుకులైన బియ్యం, పంచదార ఖచ్చితమైన తూకంతో చౌక ధరల దుకాణానికి చేరతాయని అధికారులు చెబుతున్నారు.

# ప్రతి వారం లక్ష్యాలతో 'మరుగు' నిర్మాణాలు చేపట్టాలి

- మండల, డివిజన్‌స్థాయి అధికారులకు ఆదేశం
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కార్తికేయమిశ్రా

**కాకినాడ సిటీ :** తూర్పుగోదావరిని బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి వారం లక్ష్యాలను నిర్ణయించుకుని సమిష్టిగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ కార్తికేయమిశ్రా ఆదేశించారు. మండల, డివిజన్ స్థాయి అధికారులతో కలెక్టరేట్ నుంచి ఆయన శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లక్ష్యసాధన కోసం సెప్టెంబర్‌లో 436 గ్రామాలను ఓడీఎఫ్‌గా ప్రకటించి, నెలాఖరు నాటికి మలవిసర్జన లేని జిల్లాగా ప్రకటించాలన్నారు. అడ్డతీగల, రంపచోడవరం, చింతూరు, కె.గంగవరం, రామచంద్రపురం, పెద్దాపురం, కోటనందూరు, రౌతులపూడి తదితర పంచాయతీల్లో ఐఎస్ఎల్ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. జాతీయ స్థాయిలో బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తూర్పుగోదావరికి మంచి ర్యాంకు సాధించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు.



కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ కార్తికేయమిశ్రా

### విద్యార్థుల ప్రమాణాలను పెంచేందుకు సర్వే

3,5, 8వ తరగతుల విద్యార్థుల సామర్థ్యం పరిశీలనకు నవంబర్‌లో ప్రత్యేక పరీక్షలు నిర్వహించనున్నట్టు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం నుంచి మూడు పాఠశాలలను ఎంపిక చేసి, నాణ్యతా ప్రమాణాలు గల ఉపాధ్యాయులతో అక్కడి విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చి, పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. తెలుగు, సోషల్, సైన్సు, లెక్కలు, ఇంగ్లీషు సబ్జెక్టులకు వారానికి రెండు సార్లు పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన మార్గదర్శకాలను ఇప్పటికే ఇచ్చామన్నారు. ఉపాధ్యాయుల వివరాలను ఎంపిక చేసి, శిక్షణ ఇచ్చి సర్వే నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని ఎంఈవోలను ఆదేశించారు. రాజమహేంద్రవరం ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ వి.విజయరామరాజు, ట్రైనీ కలెక్టర్ ఆనంద్, జేసీ–2 రాధాకృష్ణమూర్తి, జెడ్పీ సీఈవో పద్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 8.25 లక్షల పశువులకు గాలికుంటు టీకాలు

### పశు సంవర్ధకశాఖ జేడీ వెంకటేశ్వరరావు

**రాయవరం (మండపేట) :** జిల్లాలో 24వ విడత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ వి.వెంకటేశ్వరరావు రాయవరం మండలం పసలపూడి పశువైద్యశాలలో ఈ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ జిల్లాలోని 8.25 లక్షల పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వచ్చే నెల 25వ తేదీ వరకూ వేస్తారన్నారు. జిల్లాలోని కాకినాడ, రామచంద్రపురం, రావులపాలెం, అమలాపురం, రంపచోడవరం, నెల్లిపాక, చింతూరు, ప్రత్తిపాడు, జగ్గంపేట, అనపర్తిలలో వ్యాక్సిన్ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. ఎఫ్ఎండీసీపీ (ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం) యాప్ ద్వారా వ్యాధి నిరోధక టీకాల వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆన్‌లైన్ చేస్తున్నట్టు తెలిపారు. పాడి రైతు ఆధార్ నంబర్, సెల్ నంబర్‌తో సహా ఆన్‌లైన్ చేయడం వలన ఖచ్చితంగా వ్యాక్సినేషన్ వివరాలు నమోదవుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ గాలికుంటు రహిత రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. దీనివలన విదేశాలకు మాంసం, పాలు, పాల ఉత్పత్తుల ఎగుమతులకు అవకాశం ఏర్పడుతుందన్నారు. విదేశీ మారక ద్రవ్యం కూడా పెరుగుతుందన్నారు. జిల్లాలో కొత్తగా ఏర్పడిన 31 ఏరియా ఆస్పత్రులకు కంప్యూటర్లు, స్కానర్లు, ప్రింటర్లు అందజేశామన్నారు. త్వరలోనే కంప్యూటర్ ఆపరేటర్ల నియామకాన్ని కూడా చేపడతామన్నారు. విలేకరుల సమావేశంలో పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ఎం.రామకోటేశ్వరరావు ఉన్నారు.

### విధిగా టీకాలు వేయించాలి

**కరప :** రైతులందరూ తమ పశువులకు విధిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టి.వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక పశువుల ఆసుపత్రిలో శనివారం ఆయన గాలికుంటు వ్యాధి నివారణ టీకా శిబిరాన్ని ప్రారంభించారు. నెల రోజులు పాటు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి పశువులన్నింటికీ గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయించాలని ఈ సందర్భంగా ఆయన వైద్యులకు సూచించారు. ముందుగా గ్రామాల్లో దండోరా వేయించి, ఏరోజు ఏగ్రామంలో టీకా వేస్తున్నదీ రైతులకు తెలియజేయాలన్నారు. అనంతరం జేడీ వెంకటేశ్వర రావు విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని 1,250 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేయాలనేది లక్ష్యం కాగా ఇంతవరకూ 560 ఎకరాల్లో ఏర్పాటు చేశామన్నారు. వచ్చే రెండు నెలల్లో పశుగ్రాస క్షేత్రాలు పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కరప ఏడీ డాక్టర్ ఎస్.రూపకళ, నడకుదురు, అరట్లకట్ట, వేళంగి పశువైద్యాధికారులు డాక్టర్ బి.శివప్రసాద్, డాక్టర్ బి.రంజిత్‌సింగ్, డాక్టర్ బి.ప్రియాంక, సిబ్బంది సీహెచ్ దుర్గాభవాని, ఆర్‌వీవీ సత్యవతి, టి.కిశోర్, ఎం.మణికంఠ, అడపా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కరపలో పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకా వేస్తున్న జేడీ డాక్టర్ వెంకటేశ్వరరావు

## నిత్యాన్నదానానికి రూ. 95,739 విరాళాలు

**సఖినేటిపల్లి : (రాజోలు) :** అంతర్వేదిలోని శ్రీలక్ష్మీనృసింహస్వామివారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు శనివారం రూ.95,739 విరాళాలుగా అందజేసినట్టు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎం. లక్ష్మీనారాయణ తెలిపారు. 1544 మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారని చెప్పారు. స్వామివారి దర్శనం టికెట్ల అమ్మకం ద్వారా రూ.44,542 ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి మల్లాడి రాజీనామా

**భానుగుడి (కాకినాడ) :** కాకినాడ నగరంలోని జగన్నాథపురానికి చెందిన కాంగ్రెస్ నేత మల్లాడి రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ పదవులకు రాజీనామా చేశారు. శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. ఆయన గత 20 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా కన్వీనర్‌గా, పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్‌చార్జిగా, డీసీసీ ప్రధాన కార్యదర్శిగా, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. తన రాజీనామా పత్రాన్ని మాజీ కేంద్రమంత్రి పళ్లంరాజుకి, డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీకి, ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డికి అందించానన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో తాను రాజకీయాలలోకి వచ్చానని, ఆ మహానేత మరణంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పతనమైపోయిందన్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీ అడ్రస్ గల్లంతయిందన్నారు. మహానేత ఆశయాల సాధన కోసం నిరంతరం పనిచేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. త్వరలో ఏ పార్టీలో చేరేదీ వెల్లడిస్తానని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ తప్పనిసరి

**భానుగుడి (కాకినాడ) :** ఉపాధ్యాయ శిక్షణ పొందకుండానే పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు ఆన్‌లైన్ డిస్టెన్స్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో ఎస్.అబ్రహం శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ రీజనల్ సెంటర్ సూచనల ప్రకారం జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్ యాజమాన్యాల్లో పనిచేస్తూ శిక్షణ పొందని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకనుగుణంగా ప్రధానోపాధ్యాయులు సంబంధిత ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయాలని పేర్కొన్నారు. లేకుంటే ప్రధానోపాధ్యాయులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. 2019 నాటికి శిక్షణ పూర్తిచేయని ఉపాధ్యాయులను సర్వీసులోకి అనుమతించరన్నారు. పూర్తి వివరాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్ఐఓఎస్.ఏసీ.ఇన్ లేక డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ .డీఎల్ఈడీ.ఎన్ఐఓఎస్ .ఇన్ వెబ్‌సైట్లను సంప్రదించాలన్నారు.

# మదర్ థెరిసా సేవలు స్ఫూర్తిదాయకం

దానవాయిపేట :

మదర్ థెరిస్సా జయంతి శనివారం నగరంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. మదర్ సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, జిల్లా అధికార ప్రతినిధి మేడపాటి షర్మిలా రెడ్డి అన్నారు. నిర్మల మదర్ థెరిస్సా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న మదర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బళ్ల శ్రీనివాస్, సంఘం నేమాని జగదీష్, కోశాధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు.



రొట్టెలు పంపిణీ చేస్తున్న జక్కంపూడి గణేష్



ఆర్ట్స్ కళాశాల ఎదుట మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న షర్మిలా రెడ్డి

**యంగ్ స్టార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..**

చర్చిపేటలో యంగ్ స్టార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్ జయంతి నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మేడపాటి షర్మిలా రెడ్డి, పీసీసీ కాంగ్రెస్ ట్రైనింగ్ సెల్ చైర్మన్ రామినీడు మురళి, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బోడా వెంకట్ హాజరయ్యారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు, చీరలు, పండ్లు పంపిణీ చేశారు.

**కస్తూర్బా వృద్ధాశ్రమంలో..**

తగరం సోము ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో కస్తూర్బా వృద్ధాశ్రమంలో మదర్ థెరిస్సా జయంతి నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు జక్కంపూడి గణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వృద్ధులకు పండ్లు, రొట్టెలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. పడాల రాజేష్, కేవీఎన్ తనూజ్, శ్యామ్, అనిల్ పాల్గొన్నారు.

**స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో..**

లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జరిగిన కార్యక్రమానికి ఎల్ఐసీ గ్రామీణ శాఖ మేనేజర్ కె.విద్యాసాగర్, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ గంగిరెడ్డి, తుమ్మిడి విజయ్‌కుమార్, ఎల్ఐసి అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ఎలిప్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మదర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వృద్ధులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి, దుస్తులు పంపిణీ చేశారు . కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుబ్బల రాంబాబు, తుమ్మిడి బాబ్జీ, కొత్త బాల మురళీకృష్ణ పాల్గొన్నారు.

**ట్రైనింగ్ కళాశాలలో..**

కంబాలచెరువు : ట్రైనింగ్ కళాశాలలో చెగువేరా స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు బిల్డర్ బాబీ, ఆర్‌కేడీ, తులసీదాస్, దాడి గంగాధరరావు, అత్తిలి రాజు, రేలంగి శేఖర్, డి.నాగేశ్వరరావు, మోర్త అమర్, నందుపల్లి రాజు పాల్గొన్నారు.

**రాజమహేంద్రి డిగ్రీ కళాశాలలో**

రాజమహేంద్రి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మదర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ నాళం రజనీ మథర్‌థెరిస్సా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్రైనీ ప్రిన్సిపాల్ టి.సత్యసౌందర్య, ఎన్ఎస్ఎస్ పీవో వై.రామారావు తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్‌మాఫియాపై ఉక్కుపాదం మోపాలి



పోలీసు సిబ్బందికి రివార్డులు అందజేస్తున్న అర్బన్ ఎస్పీ రాజకుమారి

రాజమహేంద్రవరం క్రైం : డ్రగ్స్‌మాఫియాపై ఉక్కుపాదం మోపాలని రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ బి. రాజకుమారి అన్నారు. శనివారం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా పోలీస్ అధికారులతో క్రైం రివ్యూ సమీక్ష సమావేశం నిర్వహించారు. మద్యం దుకాణాలను రాత్రి 10 గంటలకు, బార్ అండ్ రెస్టారెంట్లను రాత్రి 11 గంటలకు కచ్చితంగా మూయించి వేయాలన్నారు. ఇంటర్ నెట్ కేఫ్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. మహిళా కేసులలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నగరపాలక సంస్థ కమిషనర్ వి.విజయరామరాజు, ఆర్టీసీ డీఎం టి.పెద్దిరాజు, ఎంవీఐ.సాయినాథ్, ఎన్‌హెచ్ఏ అధికారులు పాల్గొన్నారు.

**పోలీస్ సిబ్బందికి రివార్డులు**

గత నెలలో పాత నోట్ల రవాణాకు పాల్పడుతున్న వారిని పట్టుకున్న ఏజీఎస్ ఎస్సై రాంబాబు, శివాజీ వారి సిబ్బందికి రాజకుమారి రివార్డులు అందజేశారు. కొన్ని కేసుల పరిష్కారంపై ప్రతిభ కనబరిచిన త్రీటౌన్, టూ టౌన్, బొమ్మూరు పోలీస్ స్టేషన్ సిబ్బందికి రివార్డులు అందజేశారు.

## కాకినాడ ఎన్నికల్లో విస్తృత ప్రచారం

తాడితోట : ఆర్యవైశ్యులకు, వ్యాపారులకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటోందని ఆపార్టీ నేతలు మాజీ ఏపీఐఐసీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివ రామ సుబ్రహ్మణ్యం, రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ ఆకుల వీర్రాజు అన్నారు. కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ 30వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి రాగిరెడ్డి చంద్రకళ దీప్తి తరపున శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మెయిన్ రోడ్డు ప్రాంతంలోని పర్యటించారు. వైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని జగన్ హామీ ఇచ్చారని తెలిపారు. ప్రచారంలో కార్పొరేటర్లు నందూరి రమణ, మిండి నాగేంద్ర, మాజీ కార్పొరేటర్లు కొయ్యల రమణ, అజ్జరపు వాసు, అరువూరి ధనరాజు, ఆకుల శ్రీనివాస్, కొల్లిమళ్ల రఘు, కాంతాపాటిల్, వి.మధు, టి.తాతారావు, సందీప్, బీవీఎన్ రెడ్డి, సాయిబాబు, ఏసు, తెలంగాణ నాయకులు జగదీశ్వర గుప్తా పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది పిల్లలకు స్కాలర్ షిప్‌లు

రాజమహేంద్రవరం క్రైం : పోలీస్ సిబ్బంది పిల్లలకు శనివారం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో స్కాలర్ షిప్‌లు పంపిణీ చేశారు. త్రీటౌన్ సీఐ మారుతీరావు తన సొంత ఖర్చులతో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న పోలీస్ సిబ్బంది పిల్లలకు అందజేశారు.

## దిక్కుతోచని స్థితిలోనే దాడులు



నరవ గోపాలకృష్ణ

దానవాయిపేట : నంద్యాల ఉప ఎన్నిక, కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందనే అక్కసుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిక్కుతోచని పరిస్థితుల్లో రౌడీషీటర్లతో వైఎస్సార్ సీపీ నేతలపై దాడులు చేయిస్తున్నారని ఆ పార్టీ ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షుడు నరవ గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఓటమి భయంతోనే నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ డబ్బులు వెదజల్లిందని విమర్శించారు. రాష్ట్రంలో చంద్రబాబు ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

రాజమహేంద్రవరం క్రైం : పీ అండ్ టీ కాలనీకి చెందిన కాలేపు సూరిబాబు లారీ ట్రాన్స్‌పోర్టు కంపెనీ నిర్వహిస్తున్నారు. శనివారం కొరుకొండ రోడ్డు లోని తన తమ్ముడు ట్రాన్స్‌పోర్టు కంపెనీకి మోటారు సైకిల్‌పై వెళుతున్నారు. రాజా థియేటర్ సమీపంలోకి వచ్చేసరికి లారీ ఢీకొంది. ఈ సంఘటనలో సూరిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అలరించిన ఆంధ్ర నాట్య నర్తన సమాహారం







రాజమహేంద్రవరం కల్చరల్ : రాష్ట్రభాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నగరానికి చెందిన కళాప్రియ నృత్యకళాక్షేత్రం, విజయవాడకు చెందిన రామకృష్ణ నృత్యకళాక్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో రెండురోజుల ఆంధ్రనాట్య సదస్సు శనివారం ఆనం కళాకేంద్రంలో ప్రారంభమైంది. ఉభయ తెలుగు రాష్ట్రాలనుంచి వచ్చిన నాట్యగురువుల ఆధ్వర్యంలో వారి శిష్యులు ప్రదర్శించిన వివిధ నాట్యరీతులు ఆకట్టుకున్నాయి. హైదరాబాద్‌కు చెందిన పేరిణి శ్రీనివాస్ నిర్వహిస్తున్న నృత్యారామం విద్యార్థులు ప్రదర్శించిన నిన్నుమించిన వారెవరూ నృత్యం అలరించింది. తొలిరోజు సదస్సును విజయవంతం చేసినందుకు నిర్వాహకులలో ఒకరైన ఆచంట చంద్రశేఖర్ కళాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



సాంబమూర్తి (ఫైల్)

రాజమహేంద్రవరం క్రైం : జాంపేట ఉప్పు వీధికి చెందిన చింతల సాంబమూర్తి (50) శనివారం వినాయక చవితి సందర్భంగా ఇంట్లో నిర్వహించిన పూజా సామగ్రి పత్రి, వినాయకుడిని విగ్రహం ఒక సంచిలో తీసుకొని గోదావరిలో నిమజ్జనం చేసేందుకు మోటారు సైకిల్ పై రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జి మీద వెళుతున్నారు. అదే సమయంలో రాజమహేంద్రవరం నుంచి ఏలూరు వైపునకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ సంఘటనలో సాంబమూర్తి అక్కడికక్కడే మృతి చెందారు. సాంబమూర్తి వీడియో గ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. అతనికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. టూ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పటల్ కు తరలించారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేపర్ మిల్లు కాలుష్యంపై చర్యలు తీసుకోవాలి



పేపర్‌మిల్లు గేటు ఎదుట ధర్నా చేస్తున్న బీసీ సంఘం యువజన విభాగం నాయకులు, మహిళలు

దానవాయిపేట : పవిత్ర గోదావరి జలాలను ఇంటర్నేషనల్ పేపర్ మిల్లు యాజమాన్యం కలుషితం చేస్తోందని, ప్రభుత్వం తక్షణమే దానిపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దాస్యం ప్రసాద్ డిమాండ్ చేశారు. గోదావరి నది జలాల కాలుష్యాన్ని అరికట్టాలని కోరుతూ శనివారం ఇంటర్నేషనల్ పేపర్‌మిల్లు గేటు ఎదుట బీసీ యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ ధర్నా చేశారు. దాస్యం ప్రసాద్ మాట్లాడుతూ వెంకటనగరం వద్ద పైపులైన్ ద్వారా గోదావరిలోకి విషపూరిత రసాయనాలను పేపర్ మిల్లు విడుదల చేస్తోందన్నారు. ఆ నీటిని తాగడం వల్ల ప్రజలు రోగాలబారిన పడుతున్నారన్నారు. ఆ పైపులైన్‌ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ విషయంపై కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలికి వినతి పత్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో సంఘం రూరల్ అధ్యక్షుడు విత్తనాల శివ వెంకటేష్, ఉపాధ్యక్షుడు వై.హనుమంత్, ప్రధాన కార్యదర్శి సంతోష్, రాజేష్, రాజు, ఆనంద్, బుజ్జి పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా తరగతులు

కంబాలచెరువు : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నగర కార్యదర్శి సుంకర బాలు అన్నారు. స్థానిక ఏబీవీపీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు విద్యాలయాల్లో విద్యార్థుల మరణాలు ఇటీవలకాలంలో అధికమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వేదవ్యాస్, ఆశిష్‌కుమార్, సాయిమణి, కె.కార్తీక్, అరవింద్, సుశీల, శాంతి పాల్గొన్నారు.

## చెత్త ఏరివేత యంత్రం ఏర్పాటు

కంబాలచెరువు : నగరంలోని మురుగుకాలువల నుంచి వస్తున్న చెత్త ఏరివేతకు నగరపాలక సంస్థ శ్రీకారం చుట్టింది. దీనికోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మిషన్‌కు నల్లా చానల్ వద్ద స్క్రీనింగ్ టెస్టును శనివారం నిర్వహించారు. ఈ యంత్రం ఏర్పాటుతో మురుగుకాలువల ద్వారా వచ్చిన చెత్తను గోదావరిలోకి వెళ్లకుండా అడ్డుకోవచ్చు.

## అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగాలి

కోటగుమ్మం : కొత్త నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా అన్ని మండలాల్లో నిరంతరం అభివృద్ధి పనులు కొనసాగాలని రాజమహేంద్రవరం ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ వి.విజయరామరాజు అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం కలెక్టర్ కార్తికేయ మిశ్రా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రెవెన్యూ డివిజన్‌లోని తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించారు. రాజమహేంద్రవరం పరిధిలో రెండు ఇసుక ర్యాంపులు మూసివేశామని, వాటి స్థానంలో కోటిలింగాల పేట వద్ద కొత్త ఇసుక ర్యాంపు ప్రారంభించినట్టు తెలిపారు. ప్రభుత్వ నిర్మాణాలు చేపట్టేందుకు ఇసుక అవసరమయ్యే మండలాలు ముందుగా అర్బన్ తహసీల్దార్‌ను సంప్రదించి తీసుకోవాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

# 'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
*Sky wizards IAS academy, Visakapatnam*



జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

## మాదిరి ప్రశ్నలు

**1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?**
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

**2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?**
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

**3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?**
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

**4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?**
1) 1991 2) 1995
3) 1997 4) 2001

**5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?**
1) 1973 2) 1975
3) 1977 4) 1976

**6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?**
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

**7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

**8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?**
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు**
**వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది**
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

**10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?**
1) 1960 2) 1965
3) 1970 4) 1968

**11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?**
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

**12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?**
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

**13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?**
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

**14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?**
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

**15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?**
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

**16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?**
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

**17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?**
1) 1933 2) 1934
3) 1935 4) 1936

**18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?**
1) ట్రికిల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

**19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

**20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?**
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

**21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?**
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

**22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?**
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

**23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?**
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

**24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?**
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగవతి
4) అమర్త్యసేన్

**25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?**
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

**26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?**
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

**27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?**
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

**28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?**
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

**29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?**
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

**30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?**
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

**31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?**
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

**32. జతపరచండి.**
**జాబితా - I**
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
**జాబితా-II**
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

**33. జతపరచండి.**

| బ్యాంకు | స్థాపించిన సంవత్సరం |
|---|---|
| i) ఐ.సి.ఐ.సి.ఐ. | a) 1955 |
| ii) ఎల్.ఐ.సి. | b) 1956 |
| iii) యు.టి.ఐ . | c) 1964 |
| iv) ఎగ్జిమ్ బ్యాంక్ | d) 1982 |

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

**34. జతపరచండి.**
**జాబితా-I**
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
**జాబితా-II**
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

**35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?**
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

**36. జతపరచండి.**
**జాబితా-I**
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
**జాబితా-II**
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

**37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?**
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) అఫ్ఘనిస్తాన్

**38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?**
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

**39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?**
1) 1969 2) 1970
3) 1968 4) 1971

**40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?**
1) 1956 2) 1948
3) 1977 4) 1991

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 4 | 3) 4 | 4) 3 | 5) 2 |
| 6) 3 | 7) 4 | 8) 4 | 9) 1 | 10) 2 |
| 11) 3 | 12) 2 | 13) 2 | 14) 4 | 15) 2 |
| 16) 1 | 17) 2 | 18) 2 | 19) 4 | 20) 4 |
| 21) 2 | 22) 3 | 23) 4 | 24) 1 | 25) 4 |
| 26) 2 | 27) 4 | 28) 1 | 29) 4 | 30) 4 |
| 31) 3 | 32) 1 | 33) 1 | 34) 1 | 35) 1 |
| 36) 2 | 37) 1 | 38) 2 | 39) 1 | 40) 2 |



N. Vijayender Reddy

## BANK POs, Clerks & Groups

## GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab  2) Haryana
   3) Uttar Pradesh  4) Bihar  5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett  4) Kelly Link
   5) Margaret Verble



8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA  2) China  3) Japan
   4) Germany  5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey  2) Yemen
   3) Syria  4) Greece
   5) Lebanon
10. September 28[th] marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris  2) Vienna  3) Rome
    4) Venice  5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul  2) Beijing
    3) Shanghai  4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland  3) Singapore
    4) USA  5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

**KEY**

| | | | |
|---|---|---|---|
| 1) 5 | 2) 4 | 3) 3 | 4) 4 |
| 5) 1 | 6) 3 | 7) 2 | 8) 4 |
| 9) 3 | 10) 2 | 11) 1 | 12) 2 |
| 13) 3 | 14) 2 | 15) 1 | 16) 3 |

# పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

**పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.**

**పదో తరగతి మ్యాథమెటిక్స్ ప్రత్యేకం**

**అధ్యాయాల విశ్లేషణ:** పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1, 2, 3, 4, 5, 6, 10వ అధ్యాయాలను పేపర్–1గా, 7, 8, 9, 11, 12, 13, 14 అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

**పేపర్-1:**

1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 10. క్షేత్రమితి

**పేపర్-2:**

7. నిరూపక రేఖాగణితం; 8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు–ఛేదన రేఖలు; 11. త్రికోణమితి, 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షలో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

**అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు**


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


**ప్రిపరేషన్ ఇలా..**

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

## కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

### నాన్నా చెప్పవా?

## గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలుపెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

### గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| b | o | o | t | i | e | s | i | g |
| b | a | h | u | v | a | q | n | o |
| a | h | i | p | p | o | m | e | e |
| s | t | e | k | c | i | r | c | l |
| m | e | f | i | n | g | e | r | c |
| d | r | a | g | o | n | w | v | y |
| i | b | r | i | d | g | e | l | c |
| z | m | d | s | a | n | w | s | i |
| l | p | f | o | r | e | s | t | b |




### దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి




## చుక్కలు కలపండి.. రంగులు వేయండి



### మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి





దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అమెరికాలో సరస్సులో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది





గణపతి సహస్రనామాలపై ప్రసంగిస్తున్న సామవేదం షణ్ముఖ శర్మ

## గణపతి సహస్రనామం

# దేవతావిజ్ఞానకోశం

### ప్రవచన విరించి, సమన్వయ సరస్వతి సామవేదం

**రాజమహేంద్రవరం కల్చరల్ :** గణపతికి సంబంధించిన మంత్రశాస్త్రం అతి విస్తారమైందని, గణపతి సహస్రనామం దేవతా విజ్ఞానకోశమని ప్రవచన విరించి, సమన్వయ సరస్వతి సామవేదం షణ్ముఖశర్మ అన్నారు. పరబ్రహ్మ ఆరాధనే పసుపు గణపతిపూజ అని పేర్కొన్నారు. శనివారం కొంతమూరు వల్లభ గణపతి ఆలయంలో ఆయన గణపతి సహస్రనామ వైభవం అనే అంశంపై ప్రసంగించారు. లలితా, గణపతి సహస్రనామాలకు భాష తెలిస్తే చాలదు, శాస్త్రపరిజ్ఞానం, ఉపాసనాబలం అవసరమన్నారు. త్రిపురాసుర సంహారానికి ఆటంకాలు ఎదురవుతూంటే, నారదుని సలహాపై పరమేశ్వరుడు గణపతిని ఉపాసించగా గణపతి స్వయంగా గణపతి సహస్రనామాలను శివునికి ఉపదేశించాడన్నారు. గణపతి సహస్రంలో సమగ్రమైన విద్య, 'అ' కారం మొదలు 'క్ష' కారం వరకు అన్ని అక్షరాలు ఉండటమే కాక సంఖ్యలతోనూ కొన్ని నామాలు ఉన్నాయని, ఏ నామాన్ని తీసుకున్నా, అందులో సకల దేవతల నామాల కానవస్తాయని చెప్పారు. ఏ దేవతని ఆరాధించాలన్నా ముందుగా గణపతిని ఆరాధించాలని, గణపతిని ఆరాధించాలంటే ఇతర దేవతలను ముందుగా ఆరాధించి తీరాలన్న నియమమేమీ లేదని వివరించారు. ఇంద్రియాలు మన ఆధీనంలో ఉంటే ప్రపంచమంతా మన ఆధీనంలోనే ఉంటుంది, సమస్య తీవ్రమైతే అనుష్ఠానం తీవ్రం చేయాలని అన్నారు. గణపతి ప్రసన్నంగా ఉంటాడు కనుక సరిపోయింది, ఆయన విజృంభిస్తే ఎవరూ తట్టుకోలేరన్నారు. 'ఎక్కడ గణపతి ఉపాసన ఉంటుందో, అక్కడ లక్ష్మీదేవి కొలువుతీరి ఉంటుంది. జ్ఞానం వేరు, ఆనందం వేరు కాదు. ఎవరైనా 'నాకు జ్ఞానం ఉందికాని, ఆనందం లే'దంటే, ఆ మనిషికి జ్ఞానం లేదనే లెక్క. జ్ఞానం కలగడం వేరు, జ్ఞానం వచ్చిందన్న భ్రాంతి వేరని' వివరించారు. గహనమైన వేదవిజ్ఞానాన్ని సులభంగా అర్థం చేసుకోవడానికే పురాణాలు వచ్చాయని, ఎవరైనా, వేదశాస్త్రాలు చదివాను గనుక సహస్రనామాలతో పనిలేదని అంటే అది పొరపాటేనని, భక్తి లేకపోతే వేదశాస్త్ర పరిజ్ఞానం వ్యర్థమని అన్నారు. ముందుగా భాగవత విరించి డాక్టర్ టి.వి.నారాయణరావు మాట్లాడుతూ విష్ణుసహస్రనామాన్ని భీష్ముడు, శివ సహస్రనామాన్ని కృష్ణపరమాత్మ ఉపదేశించగా, గణపతి సహస్రనామాన్ని స్వయంగా గణపతి తండ్రికి ఉపదేశించడం విశేషమన్నారు. ట్రస్టీలు కామర్సు వరప్రసాద్, డి.వి.హనుమంతరావు, చావలి రామ్మూర్తిశాస్త్రి, చాడ బాబి, కె.అప్పాజీ తదితరులు హాజరయ్యారు.

## సత్యదేవుని నిత్యాన్నదానానికి రూ.1.50 లక్షల విరాళం

**అన్నవరం (ప్రత్తిపాడు) :** సత్యదేవుని నిత్యాన్నదానపథకానికి అనంతపురానికి చెందిన దొడియం నారాయణరెడ్డి దంపతులు రూ.1,50,116 విరాళాన్ని పథకం ఏఈఓ వైఎస్ఆర్ మూర్తికి శనివారం అందజేశారు. ఆ మొత్తంపై వచ్చే వడ్డీతో ఏటా జ్యేష్ఠ బహుళ అమావాస్య నాడు దొడియం మల్లారెడ్డి, పాపమ్మల పేరిట అన్నదానం చేయమని కోరారు.



విరాళాన్ని ఏఈఓకు అందచేస్తున్న నారాయణరెడ్డి దంపతులు

# శిల్ప, నృత్యాది కళలకు ప్రోత్సాహం



జ్యోతిని వెలిగిస్తున్న మేయర్ రజనీ శేషసాయి



కుంభహారతిని ప్రదర్శిస్తున్న నాట్యవిద్యార్థినులు

- స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఏర్పాటుకు కృషి
- రాజమహేంద్రవరం మేయర్ రజనీ శేషసాయి
- ఆంధ్ర నాట్యంపై రెండురోజుల సదస్సు ప్రారంభం

**రాజమహేంద్రవరం కల్చరల్ :** నగరంలో స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ స్థాపించి శిల్పం, నృత్యం తదితర కళలను ప్రోత్సహించే అంశాన్ని పరిశీలిస్తామని మేయర్ పంతం రజనీశేషసాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేరిణి నృత్యం లాగే మన ప్రాంతంలో ఆంధ్ర నాట్యాన్ని ముందుకు తీసుకువెళ్లి, రెండు వేల సంవత్సరాల చరిత్రగల ఈ నాట్యరీతిని ప్రోత్సహించాలన్న కళాకారుల తపనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. రాష్ట్రభాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, నగరానికి చెందిన కళాప్రియ నృత్య కళాక్షేత్రం, విజయవాడకు చెందిన రామకృష్ణ నృత్యకళాక్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రనాట్యంపై రెండు రోజుల సదస్సు శనివారం ఆనం కళాకేంద్రంలో ప్రారంభమయింది. మేయర్ జ్యోతిప్రకాశనం చేసి సభను ప్రారంభించారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న గోదావరి ఉత్సవాల్లో ఆంధ్రనాట్యానికి తగిన స్థానం ఇస్తామని తెలిపారు. పాత్రికేయుడు వి.ఎస్.ఎస్.కృష్ణకుమార్ మాట్లాడుతూ నాలుగు పుష్కర కాలాల క్రితం నటరాజ రామకృష్ణ నేతృత్వంలో ఈ గడ్డపైనే ఆలయనాట్యం ఆ పేరును సంతరించుకున్నదని తెలిపారు. అయితే, రెండువేల సంవత్సరాల చరిత్ర ఈ నాట్యానికి ఉన్నదని, రాజులు, జమీందారులు ఈ నాట్యాన్ని పోషించేవారని అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో ఆంధ్రనాట్యానికి సంబంధించిన పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పాలని మేయర్‌ను కోరారు.

### 2000 సంవత్సరాల నాటి కళకు ఏదీ ప్రోత్సాహం?

ప్రముఖ నాట్యాచార్యుడు డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 500 సంవత్సరాల చరిత్ర గల కూచిపూడికి దీటుగా రెండువేల సంవత్సరాల చరిత్రగల ఆంధ్ర నాట్యం ఎందుకు ఎదగలేకపోతున్నదో ఆలోచించాలన్నారు. కూచిపూడి నాట్యం పేరి ట ఆంధ్రనాట్యాన్ని కొందరు ప్రదర్శిస్తున్నారని, కూచి పూడి నాట్యంలో ఉన్న దరువులు నేడు ఎక్కడికి పోయా యి, కూచిపూడి సాంప్రదాయంలో ఏకపాత్రాభినయం ఎక్కడిదని ప్రశ్నించారు. గోదావరి పుష్కరాలలో తెలంగాణ ప్రాంత కళాకారులను మనం సత్కరించగా, ఈ ప్రాంతపు కళాకారులను అక్కడివారు కనీసం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి వచ్చిన 'అభినవ సత్యభామ' కళాకృష్ణ మాట్లాడుతూ కళలకు ప్రాంతీయ భేదాలు లేవన్నారు. నాట్యాచార్యుడు వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ ప్రాంతానికి చెందిన సినీ కళాకారులు అక్కడ గౌరవప్రదంగా జీవిస్తున్నారని, కళలను ప్రాంతీయదృక్పథంతో చూడటం తగదని అన్నారు. ముందుగా మేయర్‌కు కుంభహారతితో నాట్యవిద్యార్థినులు స్వాగతం పలికారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన కళాకారులు పాల్గొన్నారు.

#### ఇక్కడ ప్రదర్శన నా అదృష్టం



విజయవాడలో ఆరో తరగతి చదువుతున్నాను. గత 5 సంవత్సరాలుగా కూచిపూడి, ఆంధ్రనాట్యాలలో శిక్షణ పొందుతున్నాను. ఇక్కడ ప్రదర్శనలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను.

–దేవర్షిణి, విజయవాడ

#### అన్ని కళలనూ ప్రభుత్వం ప్రోత్సహించాలి..



ప్రభుత్వం అన్ని కళలను సమానదృష్టితో ప్రోత్సహించాలి. ఆంధ్రనాట్య వైభవాన్ని తెలియచేయడానికి ఎందరో కళాకారులు ఉభయ తెలుగురాష్ట్రాలనుంచి హాజరు కావడం ముదావహం. ప్రముఖ నాట్య విద్వాంసుడు వెంపరాల సూర్యనారాయణ చేతుల మీదుగా 'అభినవ సత్యభామ' బిరుదాన్ని, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్నాను. వేయికి పైగా ప్రదర్శనలు ఇచ్చాను. సదస్సు ఏర్పాటు చేసిన కళాప్రియ నృత్యక్షేత్రం వ్యవస్థాపకుడు ఆచంట చంద్రశేఖర్‌కు అభినందనలు.

–'అభినవ సత్యభామ' కళాకృష్ణ

#### ప్రేరణనిచ్చే పేరిణి నృత్యం

కాతీయుల కాలంలో సైనికులకు యుద్ధంలో ఉత్సాహం కలిగించడానికి జాయప్ప అనే సైన్యాధిపతి పేరిణి నాట్యాన్ని ప్రోత్సహించాడు. గత 5 సంవత్సరాలుగా కళాప్రియ నృత్యకళాక్షేత్రంలో ఆచంట చంద్రశేఖర్ వద్ద శిక్షణ పొందాను. అన్ని నాట్యసాంప్రదాయాలనూ ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరుతున్నాను.



–లంకా సతీష్, రాజమహేంద్రవరం



## జాతీయ అవార్డు అందుకున్న సుబ్రహ్మణ్యం



అవార్డును అందుకుంటున్న ఐఎన్ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం

**కడియం (రాజమహేంద్రవరం రూరల్) :** ఇండియన్ నర్సరీమెన్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం శనివారం ఢిల్లీలో జాతీయ అవార్డును అందుకున్నారు. నేషనల్ అగ్రిపెన్యూర్స్ సమ్మిట్–2017లో నెదర్‌ల్యాండ్ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఆనంద్‌కృష్ణన్ ఆయనకు అవార్డును అందించారు. వ్యవసాయ రంగంలో గణనీయమైన కృషి చేస్తున్న పలువురికి పురస్కారాలను అందజేశారు. జీఎస్‌టీ భారం నర్సరీ రైతులపై పడకుండా సుబ్రహ్మణ్యం చేసిన కృషిని పలువురు ఈ సందర్భంగా అభినందించారు. దేశవ్యాప్తంగా నర్సరీ రంగం అభివృద్ధికి ఐఎన్ఏ ద్వారా చేస్తున్న కృషిని కొనియాడారు.

## వంగభూమి నుంచి వరిచేలకు..



రాపర్తిలో నాట్లు వేస్తున్న బెంగాల్‌కు చెందిన మగ కూలీలు

**పిఠాపురం రూరల్ :** సాధారణంగా మన ప్రాంతంలో వరినాట్లను మహిళా కూలీలే వేస్తుంటారు. అలాంటిది.. పిఠాపురం మండల పరిధిలో ఏలేరు శివారు ఆయకట్టు భూముల్లో రైతులు మగకూలీలతో నాట్లు వేయించడం విశేషం. అంతేకాదు.. వారంతా పశ్చిమబెంగాల్ నుంచి వచ్చిన వలసకూలీలు కావడం మరింత ఆసక్తికరం. స్థానిక కూలీలతో నాట్లు వేయించేందుకు రూ.5,500 అవుతుండగా బెంగాల్ కూలీలు ఎకరాకు రూ.3,600కే నారుతీసి, నాట్లు వేస్తున్నారని రైతులు చెపుతున్నారు. వంగదేశం నుంచి వచ్చిన మగకూలీలు.. గత ఏడాది వీరు రాపర్తి, భోగాపురం, పి.రాయవరం, బి.ప్రత్తిపాడు తదితర గ్రామాల్లో వేసిన నాట్లు మంచి దిగుబడి ఇచ్చామన్న నమ్మకాన్ని కూడా రైతులు వ్యక్తం చేయడం గమనార్హం.